PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 141 | విజయవాడ, ఆదివారం 24 డిసెంబర్ 2023 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 24 December 2023 | Rs

నిరసనలు.. నినాదాలు

- 12వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

2

టిటి ఛాంప్స్ హర్మీత్, బైస్యా

పంఛకుల(హర్యానా): 85వ జాతీయ టేబుల్ టెన్నిస్(టిటి) ఛాంపియన్స్‌గా హర్మీత్ దేశాయ్, పి. బైస్యా నిలిచారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో హర్మీత్ 10-12, 12-10, 14-16, 11-9, 11-8, 9-11, 11-8(4-3) సెట్ల తేడాతో జి. సాథియాన్‌ను చిత్తుచేయగా.. మహిళల ఫైనల్లో బైస్యా 10-12, 11-7, 11-6, 11-9, 8-11, 11-4తో 4వ సీడ్ అహికా ముఖర్జీని ఓడించి తొలిసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. సెమీస్‌లో పి.బైస్యా డిఫెండింగ్ ఛాంపియన్ ఆకుల శ్రీజపై సంచలన విజయం సాధించి ఫైనల్ బెర్త్ సాధించింది.

కేంద్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

- నవ కేరళం ముగింపు సదస్సులో పినరయి విజయన్
- ఆర్థిక ఫెడరలిజానికి తూట్లు పొడుస్తోందంటూ విమర్శ
- కేరళకు కేంద్రం బకాయిలు రూ. 64 వేల కోట్లు

తిరువనంతపురం : ఆర్థిక ఫెడరలిజానికి తూట్లు పొడుస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం వెల్లడించారు. తిరువనంతపురంలో నవకేరళం సదస్సు ముగింపు కార్యక్రమంలో విజయన్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళను ఆర్థికంగా అణగదొక్కుతోందని విమర్శించారు. కేంద్రం నుంచి ఇంకా రూ 64 వేల కోట్ల బకాయిలు రావాల్సిఉందనిఆయన వెల్లడించారు. కేరళకు జిఎస్‌టి పరిహారాన్ని నిలిపేయడం, రెవెన్యూ లోటు గ్రాంట్‌లో కోత పెట్టడం, రాష్ట్ర రుణ పరిమితిని కుదించడం వంటి చర్యల ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తోందని అన్నారు. అలాగే విభజన పూల్ నుంచి కేరళ ఆదాయ వాటాను తగ్గించిందని చెప్పారు. కేరళలో మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల్లో కేంద్రం తన వాటాను నిలిపేసిందని అన్నారు. కేంద్రం ఇలాంటి ఆర్థిక ఆంక్షలను విధించడం వల్ల రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేయడానికి కష్టపడుతున్నామని, 62 లక్షల మంది లబ్ధిదారులకు సంక్షేమ పింఛన్లు సత్వరమే చెల్లించాలని విజయన్ చెప్పారు.

సమాఖ్య సూత్రాలను గౌరవించకుండా కేంద్రం చేస్తున్న సిగ్గులేని తిరస్కారాన్ని 36 రోజుల పాటు సాగిన నవకేరళ సదస్సు ద్వారా ప్రజలకు వెల్లడించామని తెలిపారు. రైట్‌వింగ్ కార్పొరేట్ మీడియా ప్రచారం చేస్తున్న అబద్ధాల తెరను తొలగించి, రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడానికి నవకేరళ సదస్సు దోహదపడిందని అన్నారు. 140 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా నవ కేరళ సదస్సు యాత్ర సాగిందని చెప్పారు. కేరళను నాలెడ్జ్ ఎకానమీగా మార్చాలనే తమ ప్రభుత్వ ఆకాంక్షకు ప్రజల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. కేరళకు రావాల్సిన వాటాను ఇవ్వకుండా తొక్కిపడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ ఫించన్లు, ఇతర సామాజిక భద్రతా కార్యక్రమాలే కారణమని కేంద్ర మంత్రి బురదజల్లుతున్నారు' అని విజయన్ విమర్శించారు.కేరళ మంత్రివర్గం నిర్ణయం మేరకు నవ కేరళ సదస్సు బస్సు యాత్ర నెల రోజుల క్రితం మంజేశ్వరంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే.

రేపిస్టు ఎమ్మెల్యేపై వేటు

లక్నో : బాలికపై అత్యాచారం కేసులో 25 ఏళ్ల కఠిన కారాగార శిక్షకు గురైన ఉత్తర ప్రదేశ్‌లోని బిజెపి ఎమ్మెల్యే రాందులర్ గోండ్‌పై అనర్హత వేటు పడింది. ఎనిమిదేళ్ల క్రితం నాటి రేప్ కేసులో దుద్ధి నియోజకవర్గం ఎమ్మెల్యే గోండ్‌ను సోన్‌భద్రలోని ఎంపి-ఎమ్మెల్యే సెషన్స్ కోర్టు ఈ నెల 12న దోషిగా నిర్ధారించింది. మూడు రోజుల తరువాత శిక్షను ఖరారు చేసింది. గోండుకు 25 ఏళ్ల జైలు శిక్ష, రూ 10 లక్షల జరిమానాను సెషన్స్ జడ్జి అహ్సాన్ ఉల్లా ఖాన్ విధించారు. జరిమానాను ఇప్పుడు వివాహిత అయిన బాధితురాలికి అందచేయాలని జడ్జి ఆదేశించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష విధించబడిన చట్టసభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారనే సంగతి తెలిసిందే.ఈ అత్యాచార ఘటన 2014లో జరగ్గా.. అత్యాచార బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో గోండ్‌పై ఐపిసి సెక్షన్లు 376 (రేప్), 506 (నేరమైన బెదిరింపులకు శిక్ష)తోనూ అలాగే లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టంలోని నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసారు. ఈ సమయంలో గోండ్ ఎమ్మెల్యేగా లేరు, అయితే ఆయన భార్య గ్రామ ప్రధాన్‌గా ఉన్నారు. పోక్సో చట్టం ప్రచారం ఈ కేసు విచారణ ప్రారంభమైంది. అయితే తరువాత గోండ్ ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో ఎంపి, ఎమ్మెల్యేల కోర్టుకు బదిలీ చేశారు.ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకూ వేర్వేరు కేసుల్లో దోషులుగా కొంత మంది చట్టసభ సభ్యులపై అనర్హత వేటు పడింది.

బాబుతో పికె భేటీ

బిజెపి ఎంపి విమానంలో లోకేష్‌తో కలిసి అమరావతికి రాక

- ఇటీవలి వరకు వైసిపికి ఎన్నికల వ్యూహకర్త ఆయనే
- దాంతో అధికార పార్టీలో గుబులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో ప్రఖ్యాత ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ (పికె) శనివారం అమరావతికొచ్చి ప్రత్యేకంగా భేటీ కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ఇటీవలి వరకు పికె అధికార వైసిపికి ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరిస్తున్నారు. అటువంటి వ్యక్తి హఠాత్తుగా చంద్రబాబుతో సమావేశమై గంటల కొలది చర్చించడంపై సర్వత్రా ఆసక్తిగా మారింది. వైపిపిలో గుబులు పుట్టిస్తోంది. పికె, చంద్రబాబు ఇద్దరి మధ్య ఏ అంశాలు చర్చకొచ్చాయనే దానిపై ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. పికె పూర్తిగానే వైసిపికి దూరమయ్యారా లేదంటే కేవలం కొన్ని సలహాలివ్వడానికే బాబును కలిశారా అనే విషయంపై స్పష్టత లేదు. నారా లోకేష్‌తో కలిసి ప్రత్యేక విమానంలో పికె శనివారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయానికి చేరుకొని, అక్కడి నుంచి ఇద్దరూ కలిసి ఉండవల్లిలోని బాబు నివాసానికి వెళ్లారు. అక్కడ బాబు, పికె, లోకేష్ మధ్య సుదీర్ఘ మంతనాలు సాగాయని తెలుస్తోంది. ఇప్పటికే పికె రానున్న ఎన్నికలపై తాను తయారు చేసిన సమగ్ర నివేదికను బాబుకు అందజేశారని సమాచారం.

ఎత్తుగడలపై వ్యూహ రచన

చంద్రబాబు అరెస్ట్, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ, జనసేన, టిడిపి మధ్య ఎన్నికల పొత్తులపై చర్చలు సాగుతున్న తరుణంలో పికె టిడిపి శిబిరానికి దగ్గర కావడం గమనార్హం. సాధారణంగా పికె మార్క్ రాజకీయం మన రాష్ట్రం సహ దేశానికి, పలు రాష్ట్రాలకు సుపరిచితమే. సోషల్ ఇంజనీరింగ్, సంక్షేమ పథకాలు, తరగతులవారీగా జనం నాడి పట్టుకోవడం, ప్రత్యర్థి పార్టీలపై భావజాలపరంగా ఆధిపత్యం సాధించడం పికె వ్యూహాల్లో ప్రధానంగా ఉంటాయని చెబుతారు. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో జగన్‌పై దాడి, వివేకా హత్య, సినిమా హీరో శివాజీ గరుడ పురాణం, డేటా చోరీ, తదితరాల వెనుక పికె సూచనలున్నాయని గతంలో టిడిపి విమర్శించింది. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ఎంతో ముందు నుంచే పికె వైసిపికి పని చేశారు. జగన్ పాదయాత్ర, మ్యానిఫెస్టో తయారీ, ఎన్నికల హామీలు, రోజువారీగా ప్రతిపక్షాలపై విమర్శలు పికె టీమే జగన్‌కు, వైసిపికి తయారు చేసి ఇచ్చేదని, చివరికి అభ్యర్థుల ఎంపిక, గెలుపు ఓటములపై పీరియాడికల్ సర్వేలు చేసి ఎప్పటికప్పుడు వైసిపికి చేరవేసింది. కాగా పికె కొన్నాళ్లుగా వైసిపికి దూరమయ్యారని, పికె నుంచి విడిపోయిన ఐ-ప్యాక్ అనే మరో కన్సెల్టెన్సీ ప్రస్తుతం వైసిపికి పని చేస్తోందని, ఆ సంస్థ సూచనల మేరకే చాలా చోట్ల ప్రస్తుతం జగన్ అభ్యర్థులను మార్పు చేస్తున్నారని చెబుతున్నారు. కాగా ఇప్పటికీ వైసిపికి కీలక సర్వేలు పికె కనుసన్నల్లోనే జరుగుతున్నాయని సమాచారం.

బిజెపి ఎంపి ఫ్లయిట్...

అమరావతికి వచ్చిన పికె, లోకేష్‌లు ప్రయాణించిన విమానం బిజెపికి చెందిన ఒక ఎంపికి చెందినదని, లేదంటే ఆ నేతే వీరికి విమానాన్ని సమకూర్చారని చర్చ జరుగుతోంది. కాగా ఎపి ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాయని చెబుతున్నాయి. అయితే ఎన్‌డిఎలో ఉన్న జనసేన, బిజెపి అనుమతి తీసుకునే టిడిపితో జత కట్టిందా అనే విషయంపై మాత్రం టిడిపి, బిజెపి, జనసేన స్పష్టత ఇవ్వట్లేదు. బిజెపి ఆశీస్సులు తమ కలయికకు తప్పకుండా ఉంటాయని మాత్రమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. మొన్న జరిగిన తెలంగాణ ఎన్నికల్లో జనసేన, బిజెపి కలిసి పోటీ చేసి భంగపడ్డాయి. టిడిపి ఎన్నికలకు దూరంగా ఉంది. ఇక్కడి పరిస్థితేంటో మూడు పార్టీలూ చెప్పట్లేదు. ఈ తరుణంలో పికెను చంద్రబాబుతో కలిపించేందుకు బిజెపి ఎంపి విమానం ఏర్పాటు చేయడం గమనార్హం.

తెలంగాణలో బోల్తా

ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో పికె టీం బిఆర్‌ఎస్‌కు ఎన్నికల వ్యూహకర్తలుగా పని చేసినా ఓటమి మూటగట్టుకుంది. ఇప్పుడే టిడిపి పికెను సలహాదారుగా ఎంపిక చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే టిడిపికి షోటైం కన్సెల్టెన్సీ సంస్థ అధినేత రాబిన్ శర్మ వ్యూహకర్తగా పని చేస్తున్నారు. ఆయన బృందం కూడా బాబు, పికె మధ్య జరిగిన చర్చల్లో పాల్గొన్నట్లు సమాచారం. పికె 2011 నుంచి వివిధ రాజకీయ పార్టీలకు వ్యూహకర్తగా పని చేశారు. తొలుత మోడీకి గుజరాత్‌లో 2012లో మూడవ తడవ సిఎం కావడం కోసం పని చేశారు. ఆ తర్వాత బిజెపికి 2014 సార్వత్రిక ఎన్నికల్లో పని చేశారు. జెడిఎస్, టిఎంసి, కాంగ్రెస్, ఆప్, డిఎంకె, వైసిపిలకు పని చేశారు. సక్సెస్‌లతోపాటు ఫెయిల్యూర్స్ కూడా ఉన్నాయి. యుపిలో కాంగ్రెస్, తమిళనాడులో ముందటి ఎన్నికల్లో డిఎంకె, మొన్న తెలంగాణలో బిఆర్‌ఎస్‌లు పికె సూచనలిచ్చినా ఓడిపోయాయి.

230 కోట్లతో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి

- రిమ్స్‌లో ప్రారంభించిన సిఎం
- కడప పర్యటనలో బిజిబిజీ

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

కడప జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజైన శనివారం రిమ్స్‌లో రూ. 230 కోట్లతో చేపట్టిన 452 పడకల సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిని సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. వంద పడకల కేన్సర్ కేర్ విభాగాన్ని, మరో వంద పడకల సైక్రియాటిక్ బ్లాకులను కూడా ఆయన ప్రారంభించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలతో సిఎం బిజిబిజీగా గడిపారు. బద్వేల్, కడప ప్రాంతాల్లో సుమారు రూ.1,340 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.ఆరు కోట్ల వ్యయంతో ఆధునీకరించిన కలెక్టరేట్ ప్రాంగణాన్ని కూడా సిఎం ప్రారంభించారు. బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటైన సెంచరీ ఫ్లైవుడ్ పరిశ్రమను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయిగా అభివర్ణించారు. బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని ఎపిఐఐసి పారిశ్రామికవాడలో వంద ఎకరాల్లో రూ.1000 కోట్లతో ఈ ప్లాంటును ఏర్పాటు చేశారు. కడపలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద తనను కలిసిన మాజీ మంత్రి వైఎస్ వివేకా మాజీ గన్‌మెన్‌తోనూ, ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డితోనూ జగన్ మాట్లాడారు.

కడపలో రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న సిఎం జగన్

కోటిరెడ్డి సర్కిల్‌ను ప్రారంభించిన అనంతరం రోడ్డు మార్గంలో ఇడుపులపాయకు వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, కలెక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష, రైతు, ప్రజాసంఘాల నాయకుల అరెస్టు

సిఎం పర్యటనకు 24 గంటల ముందు వామపక్ష నాయకులు, డివైఎఫ్ఐ, యుటిఎఫ్ సహా పలువురికి పోలీసులు నోటీసులు జారీ చేసి అదుపులోకి తీసుకున్నారు. సిఎం పర్యటనకు గంటన్నర ముందు జిల్లా అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు నిరసన తెలిపారు. వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఎం పర్యటన అనంతరం వారందరినీ విడుదల చేశారు.

ఘనంగా నంది నాటకోత్సవాలు

- ప్రారంభించిన మంత్రి చెల్లుబోయిన
- త్వరలో వీధి నాటకాలకు నంది బహుమతులు : పోసాని

లోపలి పేజీలో..

మమ్మల్ని రెగ్యులరైజ్ చేయండి

- కళ్లకు గంతలు కట్టుకుని ఎస్ఎస్ఎ ఉద్యోగుల ఆందోళన
- సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత : ఎమ్మెల్సీ ఐవి

తప్పులు లేని ఓటర్ల జాబితాతో ఎన్నికలు

- సమీక్షలో రాష్ట్ర ఉన్నతాధికారులతో కేంద్ర ఎన్నికల సంఘ
- కలెక్టర్లు, ఎస్‌పిలతో కేంద్ర ఎన్నికల సంఘం సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల నిర్వహణలో తప్పులు లేని ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, ఆ దిశలో కృషి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్రశర్మ, నితీష్‌కుమార్ వ్యాస్‌లు అధికారులకు సూచించారు. రెండురోజుల సమీక్షలో భాగంగా శుక్రవారం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను వారు ప్రస్తావించారు. విజయవాడలోని ఒక హోటల్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎటువంటి ఉద్రిక్తతలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలంటే ఓటర్ల జాబితాపై పూర్తిస్థాయి దృష్టి సారించాల్సి ఉంటుందని చెప్పారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తి కనిపించేలా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని అన్నారు. ఎన్నికల యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పారు. ఓటర్ల జాబితాలో ఎక్కడా మరణించిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండుచోట్ల ఓట్లు నమోదు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల అధికారులు, ప్రజలకు, అభ్యర్థులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై కూడా పూర్తిస్థాయి పట్టుకలిగి ఉండాలన్నారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే సిబ్బందికి సమర్థ వంతమైన మాస్టర్ ట్రైనర్లతో రాష్ట్ర, జిల్లా నియోజకవర్గాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లు కీలకంగా నిలుస్తాయని, ఈ దిశలో దృష్టి సారించాలని అన్నారు. శుక్రవారం నంద్యాల, అనంత పురం, సత్యసాయి, ఎన్‌టిఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు నివేదికలు సమర్పించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు పాల్గొన్నారు.

అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు రైతులు దుర్మరణం



గార్లదిన్నె మండలంలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ట్రాక్టర్

ప్రజాశక్తి- గార్లదిన్నె (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లాలో శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నలుగురు రైతులు ఘటనాస్థలంలోనే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... గుత్తి మండలం మాముడూరు గ్రామానికి చెందిన కుమ్మరి చిన్న తిప్పన్న (48), కుమ్మరి శ్రీనివాసులు (47), కుమ్మరి నాగార్జున (32), కుమ్మరి శ్రీనివాసులు (30) దాయాదులు. ఇటీవల సాగు చేసిన వరి పంటను కోత కోసి వడ్లను బియ్యంగా మార్చుకునేందుకు శుక్రవారం రాత్రి గార్లదిన్నె మండలంలోని ఓ రైస్ మిల్లుకు తీసుకొచ్చారు. అక్కడ వడ్లను బియ్యంగా మార్చుకుని ట్రాక్టర్లో స్వగ్రామానికి బయలుదేరారు. కల్లూరు పెన్నా నది వంతెన 44వ జాతీయ రహదారిపై శనివారం వేకువజామున మూడు గంటల సమయంలో కర్నూలు వైపు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు వారి ట్రాక్టర్‌ను వెనుకవైపు నుంచి అతివేగంగా ఢీకొంది. దీంతో, ట్రాక్టర్లో ఉన్న నలుగురు రైతులు ఎగిరి రోడ్డుపై పడ్డారు. బస్సు వారిపై నుంచి దూసుకు పోవడంతో, ఘటనా స్థలంలోనే రైతులు మరణించారు. కుమ్మరి హరి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతం భీతావహకంగా మారిపోయింది. ఈ ట్రాక్టర్ ముందు వెళ్తున్న మరో ట్రాక్టర్లోని రైతులు ప్రమాదాన్ని గుర్తించి ప్రయివేటు బస్సును అక్కడే ఆపేశారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని 108 సాయంతో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం, అతివేగంగా బస్సును నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

బాధితుల ఆందోళన

ప్రమాదానికి కారణమైన ప్రయివేటు బస్సు యజమాన్యం... మృతి చెందిన రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ మృతుల బంధువులు ఘటనా స్థలంలో ఆందోళనకు దిగారు. మృతి చెందిన వారి కుటుంబానికి రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగేవరకు మృతదేహాలను తీసుకెళ్లబోమంటూ అక్కడే బైటాయించారు. పోలీసులు సర్దిచెప్పి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి వారితో ఆందోళన విరమింపజేశారు.

పునియా బాటలో వీరేందర్ సింగ్

- పద్మశ్రీ వాపస్ ఇస్తానని ప్రకటన

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికల ఫలితాలపై నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌గా బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికను నిరసిస్తూ తాజాగా డెఫ్‌ఒలింపిక్స్ విజేత వీరేందర్ సింగ్ యాదవ్ గళం విప్పారు. భారత ప్రభుత్వం తనకు అందజేసిన పద్మశ్రీ అవార్డును తిరిగి ఇచ్చేస్తానని శనివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. గూంగా పహిల్వాన్‌గా పరిచితుడైన వీరేందర్ డెఫ్‌లింపిక్స్ (బధిరుల ఒలింపిక్స్)లో భారత్‌కు మూడు బంగారు పతకాలు సాధించారు. 'నేను కూడా నా సోదరి, ఈ దేశ ఆడబిడ్డ కోసం నా పద్మశ్రీ అవార్డును తిరిగిచ్చేస్తా. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారూ.. మీ కూతురు, నా చెల్లెలు అయిన సాక్షి మాలిక్‌ను చూసి నేను గర్విస్తున్నాను. ఈ దేశంలో దిగ్గజ ఆటగాళ్లు కూడా దీనిపై స్పందించాలి..' అని ట్వీట్ చేశాడు. తన ట్వీట్‌ను సచిన్ టెండూల్కర్, నీరజ్ చోప్రాలకు ట్యాగ్ చేశారు. వీరేందర్ సింగ్‌ను భారతప్రభుత్వం 2015లో అర్జున, 2021లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

పంజాబ్‌లో అఖిల భారత రైతు సదస్సు

ఎస్‌కెఎం సమన్వయ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ: పంటలకు కనీస మద్దతు ధర , రైతులకు రుణ విముక్తి వంటి తమ డిమాండ్ల సాధనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు వచ్చే నెలలో పంజాబ్‌లో అఖిల భారత రైతు సదస్సు జరగనుంది. రెండు రోజుల పాటు ఇక్కడ జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ సమన్వయ కమిటీ, జనరల్ బాడీ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. విద్యుత్ ప్రైవేటీకరణ, ఒలింపిక్ పతక విజేత, ప్రముఖ మహిళా రెజ్లర్ సాక్షి మాలిక్ పోరాటం, ప్రతిపక్ష ఎంపీలపై సామూహిక సస్పెన్షన్, పార్లమెంటులో నిరసన తెలిపిన యువకులపై ఉపా కింద కేసులు బనాయించడం, ఎన్నికల కమిషనర్ నియామక కమిటీ నుంచి ప్రధాన న్యాయమూర్తిని తొలగించడం వంటి అంశాలపైనా ఈ సదస్సు కేంద్రీకరిస్తుందని సమన్వయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. కార్పొరేట్ ఆధిపత్య విధానాల వల్ల సంక్షోభంలో పడిన వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ విధానాలను ఈ సదస్సు ముందుకు తెస్తుందని తెలిపింది. కార్పొరేట్- హిందూత్వ పొత్తుకు వ్యతిరేకంగా రైతుల ఐక్యతను మరింత పటిష్టపరచాలని కోరింది. లఖింపూర్‌లో రైతులను కారుతో తొక్కించి చంపిన కేసులో పాత్ర ధారి అజయ్ మిశ్రాను కేబినెట్ నుంచి

తొలగించాలన్న డిమాండ్‌ను ఎస్‌కెఎం పునరుద్ఘాటించింది. మహిళా రెజ్లర్ల పట్ల కీచకుడిగా మారిన భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ తన సన్నిహితుడ్ని రెజ్లింగ్ చీఫ్‌ను చేయడాన్ని నిరసిస్తూ సాక్షిమాలిక్ రెజ్లింగ్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం, ఆమెకు మద్దతుగా బజరంగ్ పునియా, వీరేంద్ర సింగ్ వంటి రెజ్లర్లు పద్మశ్రీ అవార్డులను వాపసు చేయడం ప్రధాని నరేంద్ర మోడీకి గట్టి ఎదురు దెబ్బ అని ఎస్‌కెఎం పేర్కొంది.

నెల్లూరులో చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో బోనాలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, విజయనగరం జిల్లా గంట్యాడలోని సమ్మె శిబిరంలో సెల్ ఫోన్లకు పూజ చేస్తున్న అంగన్‌వాడీలు

నిరసనలు .. నినాదాలు

12వ రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి- యంత్రాంగం

కనీస వేతనం రూ.26 ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారానికి 12వ రోజూ కొనసాగింది. జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద సమ్మె శిబిరాలు నిర్వహించారు. వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రెవెన్యూ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ వాహనాన్ని అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఆమదాలవలస సమ్మె శిబిరంలో పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధనరావు సందర్శించి ఆట, పాటలతో అంగన్‌వాడీలను ఉత్సాహపర్చారు. విజయనగరం జిల్లాలో పోస్టుకార్డుల ద్వారా ముఖ్యమంత్రికి అంగన్‌వాడీలు మొరపెట్టుకున్నారు. తమ సమస్యలపై స్పందించాలని కోరుతూ ఉత్తరాలు రాసి పోస్టు చేశారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద రహదారిపై భోజనాలు చేసిన నిరసన తెలిపారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన సెల్ ఫోన్లకు గంట్యాడలో అంగన్‌వాడీలు సమ్మె శిబిరంలో పూజలు చేశారు. యాప్‌ల వల్ల అనారోగ్యం పాలవుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం, సీతంపేట, సీతానగరం, కొమరాడ, సాలూరు మండలాల్లో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రజలకు తప్పుడు సమాచారమిస్తూ చెవిలో పువ్వులు పెడుతోందని తెలియజేస్తూ చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా తాళాలు బద్దలు కొట్టించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా చీడికాడలో అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెంలో భిక్షాటన చేశారు. అడ్డతీగలలోని దీక్షా శిబిరంలో పచ్చి గడ్డి తింటూ, రాజవొమ్మంగిలో ఒంటి కాలుపై నిలబడి, పెదబయలు, అరకులోయలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. హుకుంపేటలో ర్యాలీ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు, కొవ్వూరులో చెవిలో పూలు పెట్టుకుని, ఉండ్రాజవరం, గోకవరంలో వంటా-వార్పుతో నిరసన తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో విప్లవ గీతాలు ఆలపించారు. ఏలూరు అర్బన్‌లోని సమ్మె శిబిరాన్ని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరావు సందర్శించి మద్దతుగా మాట్లాటారు. కలిదిండిలో చెవిలో పూలు పెట్టుకుని, ముసునూరులో మోకాళ్లపై నొల్చొని, జీలుగుమిల్లిలో మెడలో ఎర్ర కండువాలు ధరించి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. నిడమర్రులో విఒఎల సంఘం బృందం సమ్మెకు మద్దతు తెలిపింది. గణపవరంలో రైతు సంఘం నాయకులు, పాలకొల్లులో రైస్ మిల్లు కార్మికులు, మొగల్తూరులో ఆశా వర్కర్లు, అత్తిలిలో కెవిపిఎస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతుగా మాట్లాడారు. పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల్లో చెవిలో పువ్వులు పెట్టుకుని, నరసాపురం టౌన్‌లో మెడలో ఎర్ర రిబ్బన్లు వేసుకుని నిరసన తెలిపారు. కాళ్లలో అంగన్‌వాడీ టీచర్లు విప్లవ గీతాలు ఆలపించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో అంగన్‌వాడీలు భారీ సంఖ్యలో మానవహారం నిర్వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, జి.రామన్న పాల్గొని మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే అన్ని సంఘాలు, రాజకీయ పక్షాలు రంగంలోకి వస్తాయని హెచ్చరించారు. నందిగామలో ప్లేట్లు మోగిస్తూ అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరంలో ఆకులు, గడ్డి తింటూ నిరసన తెలిపారు. బంటుమిల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఒంటి కాలిపై నిలుచొని, జగన్‌కు దండం పెడుతూ, మంగళగిరిలో సాష్టాంగ నమస్కారాలతో నిరసన తెలిపారు. తుళ్లూరులో రాస్తారోకో నిర్వహించారు. మంగళగిరిలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ప్రజాఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్‌సాయి ప్రసాద్ మద్దతు తెలిపారు. సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. నరసరావుపేటలో చౌక్ వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ సందర్శించి మద్దతు తెలిపారు.

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం పరిధి ఐదు మండలాల్లోని దీక్షా శిబిరాలను ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి సందర్శించారు. అంగన్‌వాడీలకు వేతనం రూ.19 వేలకు పెంచి సిఎం జగన్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బాపట్లలో అంగన్‌వాడీలు రోడ్డుపై ప్రయాణించే వాహనాలను, పట్టణ సిఐ వాహనాన్ని తుడిచి నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో సమ్మె శిబిరంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. అంగన్‌వాడీ టీచర్ల జీతాలు పెంచాలని కోరుతూ కొండపిలో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. నెల్లూరు జిల్లాలో అంగన్‌వాడీలు చెవిలో పువ్వు పెట్టుకొని, అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలిపారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతి జిల్లా రేణిగుంట గుడి వద్ద అంగన్‌వాడీలు అక్కచెల్లెళ్లు కొంగుపట్టి 'జగనన్న భిక్షాటన' చేపట్టారు. 'ఏడు కొండలవాడా... గోవింద.. జగనన్న మనస్సు మార్చవ-య్యా..' అంటూ నినాదాలు చేశారు. బిఎన్ కండ్రిగలో కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. 'కంటి తుడుపు జిఒలు వద్దు... సమస్యలు పరిష్కరించాలి' అంటూ తిరుపతిలో నల్లరిబ్బన్లు కట్టుకుని దీక్ష కొనసాగించారు. కర్నూలు జిల్లాలో కళ్లకు గంతలు కట్టుకొని, నంద్యాల జిల్లాలో ఒంటి కాలుపై నిల్చొని, అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో బోనాలు ఎత్తి నిరసన తెలిపారు. బొమ్మనహాల్‌లో రాస్తారోకో చేశారు. తాడిపత్రిలో వేపాకు తింటూ నిరసన తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో పెనుకొండలో జగన్ పంగనామాలు పెట్టారంటూ 'గోవిందా.. గోవిందా... అంటూ నినాదాలు చేశారు. కదిరిలో మౌనప్రదర్శన నిర్వహించారు.

ఆశా వర్కర్ల మద్దతు

అంగన్‌వాడీల సమ్మెకు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) మద్దతు ప్రకటించింది. అంగన్‌వాడీలకు మద్దతుగా అన్ని మండల కేంద్రాల్లో 26న నిరసన ప్రదర్శనలు నిర్వహించి తహశీల్దాలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శులు కె.ధనలక్ష్మి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్, ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా నంది నాటకోత్సవాలు

- ప్రారంభించిన మంత్రి చెల్లుబోయిన
- త్వరలో వీధి నాటకాలకు నంది బహుమతులు : పోసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర స్థాయి నందినాటకోత్సవాలను శనివారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ ప్రారంభించారు. నందినాటకోత్సవాల్లో భాగంగా తొలుత శ్రీకాళహస్తీశ్వర మహాత్యం (భక్తకవి సత్కీర) పద్యనాటకం, తరువాత 'ఎర్రకలువ' సాంఘిక నాటకం, 'నాన్న నేనొచ్చేస్తా' అనే మరో నాటకాన్ని ప్రదర్శించారు.

మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. కళలు వినోదంతో పాటు సమాజంలో సంస్కరణలకు దోహదపడుతున్నాయన్నారు. కళాకారులు ఆర్జితం కంటే ఆశయం, సమాజహితం కోసం ప్రదర్శనలు చేస్తుంటారని చెప్పారు. కళాకారుల జీవన ప్రమాణాలు, వారి ఆశయాలు, తపన పట్ల చిత్తశుద్ధితో వారిని ప్రోత్సహించాలని నందినాటకోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర చలన చిత్ర టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి మాట్లాడుతూ.. అర్హులకు నందినాటకోత్సవ అవార్డులను ప్రదానం చేయాలని సిఎం ఆదేశించారన్నారు. వచ్చే సంవత్సరం నుంచి వీధినాటకాలకు నంది బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. రూ.రెండు లక్షల పారితోషికం ఇస్తామని తెలిపారు. అనంతరం రంగ ప్రస్తానం సిడిలను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ టి. విజయ్ కుమార్ రెడ్డి, శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహరనాయుడు పాల్గొన్నారు.

నాటక రంగ ప్రస్తానం సిడిని విడుదల చేస్తున్న మంత్రి చెల్లుబోయిన

తక్షణమే పరిష్కరించండి

- అంగన్‌వాడీ సమస్యలపై చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో 11 రోజులుగా సమ్మె చేస్తూ ఉన్నా పట్టించుకోకపోవడం జగన్ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోగా న్యాయం కోసం రోడ్డెక్కిన వారి నిరసనలను అణచివేయడం దుర్మార్గమని తెలిపారు. అంగన్‌వాడీల కష్టాన్ని నాడు టిడిపి ప్రభుత్వం గుర్తించిందని, 2014 నాటికి రూ.4,200 వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు రూ.6,300లకు పెంచామని, తర్వాత కాలంలో రూ.10,500 చేశామని వివరించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అంగన్‌వాడీలకు కష్టాలు మొదలయ్యాయని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదన్నారు. ఆంక్షల పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడని హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఎన్‌ఆర్‌ఐ యువకుడిని అరెస్ట్ చేయడంపై పెట్టే శ్రద్ధ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.

సంఘ్ సన్నిహితులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు !

- పక్కదారి పడుతున్న నియామక ప్రక్రియ
- అధ్యాపకులు, ఎంపీల ఆగ్రహం

న్యూఢిల్లీ : సంఘ్ పరివార్‌కు సన్నిహితంగా ఉండే అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కట్టబెట్టేందుకు వీలుగా ఢిల్లీ యూనివర్సిటీలో నియామక ప్రక్రియ చేపట్టిందని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులు, పలువురు ఎంపీలు ఆరోపించారు. ఢిల్లీ వర్సిటీ సహా ప్రభుత్వ యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో వారంతా దేశ రాజధానిలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశమయ్యారు. వివిధ కేంద్ర విశ్వవిద్యాలయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్‌ఎస్‌ఎస్‌కు సన్నిహితంగా ఉండే వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా చేర్చుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో నియామక ప్రక్రియనే పక్కదారి పట్టిస్తున్నారని ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జకీర్ హుస్సేన్ కళాశాలలో 12 సంవత్సరాలు సేవలు అందించిన ప్రముఖ దళిత ఉపాధ్యాయుడు లక్ష్మణ్ కుమార్‌ను ఇటీవలే తొలగించారని వారు గుర్తు చేశారు. యూనివర్సిటీలోని హిందీ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న అపూర్వానంద్ విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీని నియంత్రించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేశారు. సిలబస్ రూపకల్పనలో ఆయా విభాగాల నుండి సూచనలు తీసుకునే వారే లేరని చెప్పారు. దశాబ్దాల తరబడి విద్యాబోధన చేస్తున్న వందలాది మంది అధ్యాపకులను తొలగిస్తున్నారని, ఇంటర్వ్యూలో వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలు ప్రమాణాలు పాటించని పక్షంలో బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు నష్టపోతారని అన్నారు.

నియామకాలలో పారదర్శకతే లేకుండా పోతోందని జేఎన్‌యూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డీకే లోబియాల్ మండిపడ్డారు. యూనివర్సిటీలలో ఉమ్మడి ప్రవేశ పరీక్షలు ప్రవేశపెట్టడంతో విద్యా వ్యవస్థ పైన దాడి మొదలైందని ఢిల్లీ వర్సిటీ అధ్యాపక సంఘం మాజీ అధ్యక్షురాలు నందితా నారాయణ్ చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు జరుపుతున్న ఆందోళన నుండి విద్యను వేరు చేయరాదని డీఎంకేకు చెందిన ఎంపీ విల్సన్ అభిప్రాయపడ్డారు.

రెండు గంటల కంటే తక్కువే చర్చ

- స్వల్ప వ్యవధిలోనే సగం బిల్లులు ఆమోదం
- పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ ఆమోదించిన బిల్లుల్లో సగం బిల్లులు ఒక్కొక్కటి రెండు గంటల కంటే తక్కువ నిడివితోనే చర్చ జరిగి ఆమోదం పొందినట్లు తెలుస్తోంది. పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ విశ్లేషణ ప్రకారం, 17వ లోక్‌సభ ఆమోదించిన బిల్లుల్లో దాదాపు సగం బిల్లులు ఒక్కొక్కటి రెండు గంటల కంటే తక్కువ చర్చల తరువాత ఆమోదం పొందాయి. 16 శాతం మాత్రమే స్టాండింగ్ కమిటీలకు సూచించారు. గురువారం ముగిసిన శీతాకాల సమావేశాల వరకు, 17వ లోక్‌సభ వ్యవధిలో 172 బిల్లులు చర్చించి ఆమోదించారు. వీటిలో 86 (48 శాతం) లోక్‌సభ ఆమోదించగా, 103 (60 శాతం) రాజ్యసభ ఆమోదించింది. లోక్‌సభ 34 (20 శాతం) బిల్లులను రెండు నుండి మూడు గంటల చర్చతో, 28 (16 శాతం) ఒక్కొక్కటి మూడు నుండి నాలుగు గంటల చర్చతో, 24 (14 శాతం) బిల్లులను నాలుగు గంటల కంటే ఎక్కువ చర్చలతో ఆమోదించింది. రాజ్యసభ 30 (17 శాతం) బిల్లులను ఒక్కొక్కటి రెండు నుండి మూడు గంటల చర్చతో, 22 (13 శాతం) బిల్లులను ఒక్కొక్కటి మూడు నుండి నాలుగు గంటల చర్చతో మరియు 17 (10 శాతం) బిల్లులను ఒక్కొక్కటి నాలుగు గంటల కంటే ఎక్కువ చర్చతో ఆమోదించింది. '15వ లోక్‌సభలో కమిటీలకు సూచించబడిన బిల్లుల నిష్పత్తి 15వ లోక్‌సభలో 71 శాతం నుండి 17వ లోక్‌సభలో 16 శాతానికి తగ్గింది' అని పిఆర్‌ఎస్ పేర్కొంది. డిసెంబర్ 21న షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగా వాయిదా పడిన శీతాకాల సమావేశాల్లో 10 బిల్లులు ప్రవేశపెట్టగా, 17 బిల్లులు ఆమోదించారు. వీటిలో మూడు క్రిమినల్ చట్టాలు ఉన్నాయి. ఇవి లోక్‌సభలో 9 గంటల 28 నిమిషాల పాటు చర్చించారు. రాజ్యసభలో ఆరు గంటల ఎనిమిది నిమిషాలు చర్చించారు. 'క్రిమినల్ లా బిల్లులపై లోక్‌సభలో జరిగిన చర్చలో 34 మంది సభ్యులు పాల్గొన్నారు. వారిలో 25 మంది బిజెపికి చెందినవారు. రాజ్యసభలో 40 మంది సభ్యులు పాల్గొన్నారు. అందులో 30 మంది సభ్యులు బిజెపికి చెందినవారు"అని పిఆర్‌ఎస్ తెలిపింది.

ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

- తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-అమరావతి

ఇన్నర్ రింగ్ రోడ్డు భూ కుంభకోణంలో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం నాయకులు నారా చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగిసింది. తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం ప్రకటించారు. మంగళగరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు సిఐడి నమోదు చేసిన కేసులో చంద్రబాబు నిందితుడిగా ఉన్నారు. ఇరుపక్షాల వాదనలు గతంలో ముగిశాయి. రాతపూర్వక వాదనల నిమిత్తం శనివారం మరోసారి విచారణ జరిగింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పోలీసులను, సాక్షులను బెదిరిస్తూ మీడియాతో మాట్లాడారని సిఐడి మెమో దాఖలు చేసింది. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వరాదని కోరింది. ఆ మెమోను కొట్టేయాలంటూ చంద్రబాబు రాతపూర్వక అభ్యంతరాలను సమర్పించినట్లు న్యాయవాది గోళ్ల బసవేశ్వరరావు చెప్పారు. కేసుతో సంబంధం లేని వివరాలతో మెమో దాఖలు చేసిందన్నారు. వీడియో, పత్రికల వార్తల క్లిప్పింగ్స్ ఏవీ కూడా కేసుకు సంబంధం లేవన్నారు. లోకేష్‌ను అరెస్టు చేసేందుకు సిఐడి ఎసిబి కోర్టును కోరిందని, ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మెమో రద్దు చేయాలని, చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. వాదనల తర్వాత ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

ఎపి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్కం ఠాగూర్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్కం ఠాగూర్‌ను నియమించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నియామకం చేపట్టినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు అండమాన్ నికోబార్ దీవులకు ఠాగూర్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనున్నారు.

అమెరికాలో హిందూ ఆలయం ధ్వంసం

న్యూయార్క్ : అమెరికాలోని కాలిఫోర్నియాలో హిందూ ఆలయాన్ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విద్వేష పూరిత చర్యల్లో భాగంగానే ఆలయాన్ని దుండగులు ధ్వంసం చేశారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ కోణంలోనే దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో కాలిఫోర్నియాలోని నెవార్క్ ప్రాంతంలో ఉన్న శ్రీస్వామినారాయణ్ మందిర్‌ను దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై అమెరికాలో భారత కాన్సులేట్ తీవ్రంగా స్పందించింది. కాగా, అయోధ్యలో రామమందిరం ప్రారంభం సందర్భంగా అమెరికాలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో ఇలాంటి ఘటన జరగడం సంచలనంగా మారింది.

బాలోత్సవాలతో విద్యార్థుల్లో మానసిక పరిపక్వత

- హేలాపురి బాలోత్సవం-4 ప్రారంభంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు
- తణుకు, పల్నాడులో ప్రారంభమైన బాలోత్సవాలు

ఏలూరు బాలోత్సవంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - యంత్రాంగం

ర్యాంకులు, మార్కులే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా వారిలో మానసిక పరిపక్వత వస్తోందని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు అమీనాపేటలోని శ్రీసురేంద్ర బాహుగుణ స్కూల్ షేక్ సాబ్జీ స్మారక ప్రాంగణంలో రెండురోజులపాటు జరగనున్న హేలాపురి బాలోత్సవం-4 శనివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ సూచికగా జాతీయ జెండాను, బాలోత్సవం జెండాను ఐ. వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేరళలో ముందుగా అక్షరాస్యత ఉద్యమం ప్రజా ఉద్యమంలా సాగిందని, ఆ నేపథ్యంలో పెద్దఎత్తున బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో హేలాపురి బాలోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పిల్లలు అన్ని రంగాల్లోనూ రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. మరో ముఖ్యఅతిథి డిఇఒ పి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని కోరారు. బాల్యపు జ్ఞాపకాలు జీవితాంతం ఉంటాయని, ఇలాంటి బాలోత్సవాలు మరెన్నో జరగాలని ఆశించారు. 'చదవాలిరా ఎన్ని ఆటంకాలొచ్చినా..' పాటను వెయ్యి మందికిపైగా ఒకేసారి పాడడంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైనట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ రాష్ట్ర ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ప్రకటించి, సర్టిఫికెట్‌ను ఆహ్వాన సంఘ నాయకులకు అందజేశారు. అనంతరం 60 రకాల సాంస్కృతిక, అకాడమిక్ పోటీలు జరిగాయి. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీశ్రీ సేవా విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ తణుకు, మానవత సంయుక్త ఆధ్వర్యంలో బాలోత్సవం నిర్వహించారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక పల్నాడు రోడ్డులోని పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాలలో బాలోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 150 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ గుంటూరు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవాలు దోహదపడతాయన్నారు. కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడారు. కోలాటం, జానపద నృత్యం, లఘు చిత్రాలను విద్యార్థులు ప్రదర్శించారు.

అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతకు చర్యలు

గిగ్ వర్కర్లకు రూ.ఐదు లక్షల ప్రమాద బీమా, ఆరోగ్యశ్రీ వర్తింపు
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమావేశంలో మాట్లాడుతున్న రేవంత్, పక్కన మంత్రులు

తెలంగాణలో అసంఘటిత కార్మికుల ఉపాధి, సామాజిక భద్రతకు రాష్ట్రప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే రాజస్థాన్‌లో అమలులో ఉన్న చట్టాన్ని అధ్యయనం చేసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమగ్రమైన బిల్లు ప్రవేశపెడతామని చెప్పారు. క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్‌లు (గిగ్ వర్కర్లు), ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకునేందుకు సిఎం రేవంత్ శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో వారితో సమావేశమయ్యారు. సామాజికంగా, వ్యక్తిగతంగా, కుటుంబం, వృత్తిపరంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వారు సిఎంకు ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాలకూ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గిగ్ వర్కర్లకు సామాజిక రక్షణలో భాగంగా రూ. ఐదు లక్షల ప్రమాద బీమా, ఆరోగ్య శ్రీ వర్తింపు అమలుచేస్తామని ప్రకటించారు. ఆయా సంస్థలు కూడా కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు. నాలుగు నెలల క్రితం భవనం పైనుంచి పడి మృతి చెందిన స్విగ్గీ డెలివరీ బాయ్ కుటుంబానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. క్యాబ్ డ్రైవర్ల కోసం ఓలా మాదిరిగా ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి ఆరు వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే గ్రామసభల్లో అసంఘటిత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని సిఎం సూచించారు. సమావేశంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎఐసిసి కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సూర్‌అలీ ఖాన్, మధుయాష్కి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐ యశస్విని అదుపులోకి తీసుకున్న సిఐడి

విచారణ తరువాత 41ఏ నోటీసు జారీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యశస్విని గుంటూరుకు తరలిస్తున్న సిఐడి అధికారులు

సిఎం జగన్‌కు వ్యతిరేకంగా గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేస్తున్న టిడిపి ఎన్‌ఆర్‌ఐ విభాగం కార్యదర్శి బొద్దులూరి యశస్వి(యష్)ని హైదరాబాద్‌లో సిఐడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాపట్ల జిల్లా అమృతలూరులో అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని పరామర్శించేందుకు వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న రాష్ట్ర సిఐడి అధికారులు శనివారం గుంటూరు తరలించారు. నాలుగు గంటల పాటు విచారించారు. తరువాత 41ఏ నోటీసు వచ్చి విడుదల చేశారు. వృత్తి రీత్యా యశస్వీ అమెరికాలో ఉంటున్నారు. యశస్విని అదుపులోకి తీసుకోవడాన్ని ఖండిస్తూ జిల్లా టిడిపి నాయకులు సిఐడి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

ఓటర్ల జాబితా అక్రమాలపై పోటాపోటీగా ఫిర్యాదులు

- పరిశీలిస్తామన్న సిఇసి అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ తెలుగుదేశం, వైసిపి నేతలు పోటీ పోటీగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులు సమీక్షకోసం విజయవాడ వచ్చిన ఎన్నికల సంఘం అధికారులను కలిసి అక్రమాలపై స్పందించాలని కోరారు. వీటిని పరిశీలించి, పరిష్కరిస్తామని ఎన్కిల సంఘం అధికారులు హామీ ఇచ్చారు. టిడిపి ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దుర్వినియోగం చేస్తోందని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా టిడిపి మేనిఫెస్టోను గురించి ప్రచారం చేస్తోందని వైసిపి ఫిర్యాదులో పేర్కొంది. టిడిపి చేస్తున్న ఓట్ల డబుల్ ఎంట్రీల గురించి తెలంగాణలో ఓటుహక్కు వినియోగించుకున్న టిడిపి సానుభూతి పరుల ఓట్లను రాష్ట్రంలో నమోదు చేయించారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, ఎమ్మెల్యేలు పేర్నినాని, కొఠారు అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు ఈ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు కూడా వైసిపితో కుమ్మక్కయ్యారని, కొందరు అధికారులు కుల సంఘాల సమావేశాలకు కూడా హాజరవుతున్నారని టిడిపి, జనసేన నేతలు ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనరు ధర్మేంద్ర శర్మ, నితేష్‌కుమార్ వ్యాస్‌కి పిర్యాదు చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేశారు. టిడిపికి చెందిన ఓట్లను భారీ సంఖ్యలో తొలగించారని, కాకినాడ సిటీ, నరసాపురం, తాడికొండ, గుంటూరు వెస్ట్, పర్చూరు, కావలి, చంద్రగిరిలో అధికారపార్టీ అనుచరులు గంప గుత్తగా ఫారం-7లు దాఖలు చేశారని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హత లేదనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల విధులకు వారిని దూరం పెట్టాలని కూడా కోరారు. ధూళిపాళ్ల నరేంద్ర, వర్ల రామయ్య, బోండా ఉమా, అశోక్‌బాబు, జివి ఆంజనేయులు, జనసేన నేతలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసయాదవ్ తదితరులు అధికారులకు కలిసిన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సచివాలయ ఉద్యోగుల ఇఎల్ సరెండర్‌కు గ్రీన్‌సిగ్నల్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఎర్నడ్ లీవ్ (ఇఎల్) సరెండర్ చేసే అంశానికి ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఈనెల 22న రాత్రి పొద్దుపోయాక ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇఎల్ సరెండర్ చేసుకునే వెసులుబాటు కలిగింది. గత రెండేళ్ళుగా డిడిఒ లాగిన్ ఆప్షన్ ఎనేబుల్ చేయకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని "ఇఎల్ సరెండర్‌పై సందిగ్ధం" - "సచివాలయ ఉద్యోగుల్లో చర్చ" శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 17న ప్రచురించిన కథనానికి ప్రభుత్వం స్పందించింది. దీంతో ఉద్యోగులు ఇఎల్స్‌ను డిపార్ట్‌మెంట్ ద్వారా సరెండర్ చేసుకునే అవకాశం కలిగింది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో 15 ఇఎల్స్‌ను సరెండర్ చేసుకోవచ్చు. రెండేళ్లకు కలిపి 30 ఇఎల్స్‌ను సరెండర్ చేసుకోవచ్చని, ఎస్‌ఆర్‌లో ఎంట్రీ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. యాన్యువల్ సరెండర్ లీవ్‌కు సంబంధించి ప్రతి నెల 6 నుంచి 10వ తేదీ లోపు సబ్మిట్ చేసుకోవచ్చు. 30 రోజులు ఇఎల్స్ సరెండర్ చేస్తే ఒక నెల జీతం పొందే అవకాశం ఆయా ఉద్యోగులకు కలిగింది.

అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి : రామకృష్ణ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయంలోని స్వర్ణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో రూ.11 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చారని విమర్శించారు. కేవలం రుణాలకు సంబంధించిన వడ్డీల కింద ప్రతిఏటా రూ.60 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని రిజర్వు బ్యాంకు తప్పుబట్టిందన్నారు. అంగన్‌వాడీలు 12 రోజులుగా సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 13న బిజెపి ఎంపి ఇచ్చిన సిఫారసు లేఖ ద్వారా లోక్‌సభ గ్యాలరీలోకి ఆగంతకులు ప్రవేశించి పొగ బాంబులు వదిలి అలజడి రేపిన సంఘటనలో భద్రతా వైఫల్యాలపై హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయడమే నేరంగా భావించి 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానానికి పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాపట్లలో కళ్లకు గంతలు కట్టుకొని దీక్ష చేస్తున్న ఉద్యోగులు

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్‌సి ఐవి, ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

మమ్మల్ని రెగ్యులరైజ్ చేయండి

- కళ్లకు గంతలు కట్టుకుని ఎస్ఎస్ఎ ఉద్యోగుల ఆందోళన
- ఉద్యోగుల సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత : ఎమ్మెల్సీ ఐవి

ప్రజాశక్తి-యంత్రాంగం

సర్వ శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కళ్లకు గంతలు కట్టుకొని నిరసనలు తెలిపారు. అన్ని విభాగాల ఉద్యోగులనూ క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్‌ఎ, డిఎతో మినిమం టైమ్ స్కేల్ రూ.26 వేలు చెల్లించాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని నినదించారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని, మెరుగైన హెల్త్ స్కీమ్‌లు అమలు పరచాలని డిమాండ్ చేశారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. పాదయాత్ర సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనకాపల్లిలో ఆందోళన కొనసాగిస్తున్న క్రమంలో మునగపాక ఎంఇఒ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ జడ్డు వాసుదేవ్ బిపితో ఒక్కసారిగా కుప్పకూలారు. ఆయనను హుటాహుటిన అనకాపల్లిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం చికిత్స అందుతోంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. తొలుత ఎస్ఎస్ఎ ఉద్యోగులతో కలిసి కలెక్టరేట్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ నెలల తరబడి జీతాల బకాయిలు ఉంటే ఉద్యోగులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మెకు బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. ఏలూరులో సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు సందర్శించి మాట్లాడారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి రాష్ట్ర కార్యదర్శి గురువులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికిసమాన వేతనం ఇవ్వాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కళ్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ధర్నాలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు బి.కాంతారావు పాల్గొని మాట్లాడారు. హామీలు అమలు చేయకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నెల్లూరులో ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో డిఇఒ కార్యాలయం వద్ద ఉద్యోగులు ఆవేదన దీక్ష చేపట్టారు. బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం స్పందించాలని నినదించారు. అనంతపురం, ప్రకాశం, కడప, చిత్తూరు, శ్రీకాకుళం, కాకినాడ, సత్యసాయి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఆందోళనలు కొనసాగాయి. 'ముఖ్యమంత్రీ... మా సమస్యలను పరిష్కరించండి' అంటూ నినాదాలు చేశారు.

ముగిసిన రాష్ట్రపతి శీతాకాలం విడిది

వీడ్కోలు పలికిన తెలంగాణ సిఎం, గవర్నర్, మంత్రులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది ముగిసింది. హైదరాబాద్‌లో శీతాకాల విడిది కోసం ఈ నెల 18న భారత వాయుసేన ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి.. పర్యటన శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట విమానాశ్రయం నుంచి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవిగుప్తా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, త్రివిధ దళాలకు చెందిన అధికారులు రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.

యుఇఇయు మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్‌గా శ్రీమన్నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు

నెల్లూరులో జనవరి 21న నిర్వహించనున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్‌గా శ్రీమన్నారాయణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (రిటైర్డ్), కార్యదర్శిగా వి.సుమన్, కోశాధికారిగా టివివి ప్రసాద్ ఎన్నికయ్యారు. నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆహ్వాన సంఘం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంట్రాక్టు కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్ కుమార్, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుమన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు శివప్రసాద్, హజరత్తయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా అధ్యక్షులుగా గోగుల మహేష్‌ను ఎన్నుకున్నారు.

తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలి

- సుందరం ఫెర్రో అల్లాయీస్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - రాంబిల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని సుందరం ఫెర్రో అల్లాయీస్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నాకు దిగారు. సుందరం ఫెర్రో అల్లాయీస్ కంపెనీలో పనిచేస్తున్న 62 మంది పర్మినెంట్ కార్మికులను విధుల్లోకి రావొద్దంటూ యాజమాన్యం చెప్పడంతో వారంతా కంపెనీ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ధర్నానుద్దేశించి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం దారుణమన్నారు. వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విధులకు రావద్దని చెప్పడం సరికాదన్నారు. కంపెనీ యాజమాన్యం తన వైఖరిని మార్చుకుని తొలగించిన కార్మికులందరినీ విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం కార్మికులకు రావాల్సిన ఫుల్ అండ్ సెటిల్‌మెంట్, గ్రాడ్యూటీ, లీవులు, బోనస్, బకాయి వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో రమేష్, భూషణరావు, కృష్ణ, భూషణరావు పాల్గొన్నారు.

సుందరం ఫెర్రో ఎల్లాయీస్ కంపెనీ గేటు ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర టెలీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్

సమగ్ర ప్రణాళికలతో గ్రామాల అభివృద్ధి

- కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్

ప్రజాశక్తి-హిందూపురం (శ్రీ సత్యసాయి జిల్లా)

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో సమగ్ర ప్రణాళికలను తయారు చేసుకుని గ్రామాలు అభివృద్ధి చెందేలా ముందుకు సాగాలని కేంద్ర టెలీకమ్యూ నికేషన్ శాఖ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్ సూచిం చారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో చైతన్యం తెచ్చేలా అధికారులు ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలన్నింటినీ ప్రజలు వినియోగించుకొని అభివద్ధి చెందాలని సూచించారు. అనంతరం డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో రూ.3.60 కోట్ల చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబరిచిన వారిని, క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్‌కలెక్టర్ భరత్, వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఎ.రమణ రెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - తిరుమల

వైకుంఠ ఏకదాశి సందర్భంగా తిరుమల కొండ యాత్రికులతో పోటెత్తింది. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు ఆలయ తలుపులను తెరిచారు. అనంతరం శ్రీవారికి పూజా కైంకర్యాలు నిర్వహించారు. నిర్దేశించిన సమయం కన్నా 45 నిమిషాల ముందే సర్వదర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనాల యాత్రికులను ఆలయంలోకి అనుమతించారు. దాదాపు మూడున్నర గంటల పాటు వివిఐపిలకు దర్శనం కల్పించారు. శ్రీవారి ఆలయాన్ని రకరకాల పుష్పాలతో టిటిడి ఉద్యానశాఖ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. యాత్రికుల తాకిడి దృష్ట్యా సామాన్య భక్తులకు ముందుగానే టిటిడి టోకెన్లు జారీ చేసింది.

4,008 మంది ప్రముఖులకు దర్శనం

వైకుంఠ ఉత్తర ద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశామని, యాత్రికులందరూ శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. రూ 300 ప్రత్యేక దర్శనం, సర్వదర్శన టికెట్ల స్లాటెడ్ దర్శనాలను నిర్దేశించిన సమయం కంటే 45 నిమిషాల ముందే ప్రారంభించామని, తెల్లవారుజామున 1:30 గంటకు వైకుంఠ ఉత్తర ద్వార దర్శనాలకు యాత్రికులను అనుమతించామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి చెప్పారు. మొత్తం 4008 విఐపి బ్రేక్ దర్శన టికెట్లు జారీ చేశామన్నారు. క్యూ లైనులల్లో వచ్చే యాత్రికులకు పాలు, కాఫీ, అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల శ్రీవారిని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార మిశ్రా, సూర్య కాంత్, హిమ కోహ్లీ, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. ఎల్ భట్టి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్, కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తారాల రాజశేఖర్, రాష్ట్ర మంత్రులు, టిడిపి నేతలు సందర్శించుకున్నారు.

డాలర్‌తో రూపాయి 85కి తగ్గొచ్చు..

- మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ అంచనా

హైదరాబాద్ : వచ్చే కొత్త ఏడాదిలో రూపాయి మారకం విలువ ఒత్తిడిని ఎదుర్కోవచ్చని.. లోహాలకు డిమాండ్ పెరగొచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంఒఎఫ్ఎస్) అంచనా వేసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 81-85 మధ్య ట్రేడింగ్ కావొచ్చని ఎంఒఎఫ్ఎస్ తన కరెన్సీ, కమోడిటీ ఔట్‌లుక్ 2024లో విశ్లేషించింది. ఆ రిపోర్ట్ ప్రకారం.. ఈక్విటీ, డెట్ విభాగంలో 25 బిలియన్ డాలర్లకు పైగా నగదు ప్రవాహనాలను ఆకర్షించే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా 2024లో ఫెడ్ మూడుసార్లు రేట్లను తగ్గించవచ్చని అంచనా. 2024లో అమెరికా తన అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. డాలర్‌కు స్వల్ప ప్రతికూలత ఉండటంతో రూపాయి విలువ 81.00 - 85.00 శ్రేణీలో నమోదు కావచ్చు. 2021, 2022తో పోల్చితే 2023లో కమోడిటీలు చాలా సానుకూల ప్రారంభాన్ని కలిగి ఉన్నాయి. లోహాల తీరు ఎక్కువగా చైనాపై ఆధారపడి ఉంటుంది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
EXPRESSION OF INTEREST (EOI)

Rc. No.335/2023/F7/PH/CVO   Dt. 23-12-2023

Government VAS/ Private Veterinary Doctors are required for conducting 50,000 massive ABC Surgeries to stray dogs. Target of ABC Surgeries of 25 per day @ each doctor @750/- per month Rs.100/- for male dog and Rs.150/- for female dog for surgery approximately of Rs.75,000/- will be paid as per the target assigned and rules in vouge. (2nd call)
1) Sources provided from Shelters at Arilova & Narava
2) Document Submission starting date26.12.2023
3)Last submission date12.01.2024)

Sd/- Commissioner, GVMC

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
Finkurve Financial Services LTD. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 27.12.2023 & 31.12.2023 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
On : 27-12-2023
VIJAYWADA : VIJA-84131, VIJA-13754, VIJA-49706, VIJA-49753, VIJA-16671, VIJA-19410, VIJA-59089, VIJA-92011, VIJA-31080, VIJA-26754, VIJA-89653.
On : 31-12-2023
VIJAYWADA : VIJA-87651, VIJA-35475, VIJA-73433, VIJA-36739.
For More Details, Contact :
Arja Vara Prasad, Mobile : 8639248394
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD BANKING THAT'S # TWICE AS GOOD
ఇండియన్ బ్యాంక్, నరసరావుపేట బ్రాంచి 6/1/211/212, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. ఫోన్: 08647-222064
అనుబంధం-IV {రూల్-8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత: శ్రీ కురుగుంట్ల వెంకటరెడ్డి (ఋణగ్రహీత) మరియు శ్రీ షేక్ మహబూబ్ బీ (హామీదారు), నివాసం: డి.నెం.5-44-1, పడమట బజారు, గొరిజవోలు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వారు 13-10-2023 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.22,40,708/- (అక్షరాల ఇరవై రెండు లక్షల నలభై వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.13.10.2023 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
ఋణగ్రహీత మరియు హామీదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు, హామీదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 19 డిసెంబర్ 2023న స్వాధీనం చేసుకున్నారు.
సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను 13-10-2023 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.22,40,708/- (అక్షరాల ఇరవై రెండు లక్షల నలభై వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
స్థిరాస్తి యొక్క వివరములు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద తనఖా ఉంచబడిన సదరు ఆస్తుల వివరాలు ఈ క్రింద వివరించబడినవి: తనఖావుంచిన ఆస్తులు: గుంటూరు జిల్లా (ప్రస్తుత పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నరసరావుపేట మండలం, గొరిజవోలు గ్రామము, డి.నెం.37/2ఎ2 నందు యం॥ 1.38 సెంట్లు మరియు డి.నెం.37/24 నందు యం॥ 0.65 సెంట్లు మొత్తం యం॥ 2.03 సెంట్లు విస్తీర్ణములో అమ్మబడిన యం॥ 0.15 సెంట్లు లేదా 769.00 చ॥గ॥ విస్తీర్ణములో కమర్షియల్ గోడౌన్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: జనరల్ రోడ్డు; దక్షిణం: గంగల బంగారయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి; పడమర: గంగల బంగారయ్య యొక్క ఆస్తి; ఉత్తరం: జంగం చిన్నాల యొక్క ఆస్తి.
తేది: 19-12-2023, ప్రదేశం: నరసరావుపేట   సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
Finkurve Financial Services LTD. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 27.12.2023 వ సమయం 10 గంటలకు D. No.15-1-93/1, 1st Floor, GBC Road, Beside Janaki Devi Hospital, Upstairs Siri Dental, Ponnur, Guntur Dist. - 522124. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
ABS : ABS -30436, ABS -95054.
For More Details, Contact : Shaik Bajishaheed, Mob. 9848011704
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోనల్ ఆఫీస్, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.
కాంట్రాక్టర్స్ ఎంపానెల్‌మెంట్ కొరకు
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (పబ్లిక్ సెక్టార్ బ్యాంక్) ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశాలలో ఎయిర్ కండీషనర్ల (A.C.) సరఫరా మరియు ఇన్‌స్టాలేషన్ కోసం అర్హులైన కాంట్రాక్టర్ల నుండి ఎంపానెల్‌మెంట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పూర్తిచేసిన దరఖాస్తులను మా జోనల్ కార్యాలయం #1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007 నందు సమర్పించవలసినదిగా కోరుచున్నాము. దరఖాస్తు ఫారమ్‌తో పాటు రూ.1000/- (వాపసు ఇవ్వబడని రుసుము) జతపరచవలెను. దరఖాస్తు ఫారమ్‌తో పాటు అన్ని ఇతర వివరాలను మా జోనల్ కార్యాలయం నుండి పొందవచ్చు లేదా మా వెబ్‌సైట్ www.bankofmaharashtra.in నందుగల "టెండర్" సెక్షన్ నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. పూర్తిచేసిన దరఖాస్తులు సమర్పణకు చివరితేది 15-01-2024 సాయంత్రం 5.00 గంటల వరకు. అవసరమైన రుసుము లేని దరఖాస్తు లేదా అసంపూర్ణమైన / సంతకం చేయని దరఖాస్తులు ఆమోదించబడవు. ఎటువంటి కారణాలు చూపకుండానే అన్ని దరఖాస్తులను లేదా ఏదైనా దరఖాస్తును తిరస్కరించే హక్కు బ్యాంక్ వారికి కలదు. మరిన్ని వివరముల కోసం pln_vjd@mahabank.co.in లేదా ఫోన్ నెం. 0866-3501126, మొబైల్ నెం. 8956498935 ను సంప్రదించగలరు.
తేది: 23-12-2023   సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
Finkurve Financial Services LTD. through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: 27.12.2023 వ సమయం 10 గంటలకు CMS info Systems ltd D. No. 4-4-156 Road No. 6/1 Chandra Mouli Nagar, Guntur-522007. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
RSR Associate : RSR -86812, RSR -11801.
For More Details, Contact : Arja Vara Prasad, Mob. 8639248394
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD BANKING THAT'S # TWICE AS GOOD
ఇండియన్ బ్యాంక్, నరసరావుపేట బ్రాంచి 6/1/211/212, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522601. ఫోన్: 08647-222064
అనుబంధం-IV {రూల్-8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత: శ్రీ కురుగుంట్ల వెంకటరెడ్డి (ఋణగ్రహీత) మరియు శ్రీ దొడ్డా బ్రహ్మారెడ్డి (హామీదారు), నివాసం: డి.నెం.5-44-1, పడమట బజారు, గొరిజవోలు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వారు 13-10-2023 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.16,97,304/- (అక్షరాల పదహారు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.13.10.2023 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
ఋణగ్రహీత మరియు హామీదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు, హామీదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 19 డిసెంబర్ 2023న స్వాధీనం చేసుకున్నారు.
సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను 13-10-2023 తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి రూ.16,97,304/- (అక్షరాల పదహారు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
స్థిరాస్తి యొక్క వివరములు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద తనఖా ఉంచబడిన సదరు ఆస్తుల వివరాలు ఈ క్రింద వివరించబడినవి: తనఖావుంచిన ఆస్తులు: "ఎ" షెడ్యూలు: నరసరావుపేట యస్.ఆర్.ఓ & డి.ఆర్.ఓ., నరసరావుపేట రెవెన్యూ గ్రామము యొక్క లిమిట్స్, కోటప్పకొండ రహదారిని ఆనుకొని, రెవెన్యూ డి.నెం.287/ఎ1 యం॥ 1.42 సెంట్లలో 795.66 చ॥గ॥ లేదా 665.27 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలములో "శ్రీ మిత్ర రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన బహుళంతస్తుల రెసిడెన్షియల్ భవనము ఈ దిగువ హద్దులలో: తూర్పు: గాదె బ్రహ్మయ్యకు చెందిన ఆస్తి; దక్షిణం: షేక్ పీర్ అహ్మద్‌కు చెందిన ఆస్తి; పడమర: కె.వెంకట కోటయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి; ఉత్తరం: 40 అ॥ వెడల్పుగల రోడ్డు.
"బి" షెడ్యూలు: నరసరావుపేట, నరసరావుపేట మునిసిపాలిటీ లిమిట్, కోటప్పకొండ రోడ్డు, బ్లాక్ నెం.1, వార్డు నెం.1, డి.నెం.287/ఎ1 నందు "శ్రీ మిత్ర రెసిడెన్సీ" మొదటి అంతస్తులో 1100 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.202 మరియు అవిభాజ్యపు భాగమైన 40.00 చ॥గ॥ లేదా 33.44 చ॥మీ॥ స్థలముతో సహా యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: ఉమ్మడి వరండా; దక్షిణం: శూన్యాకాశము వైపు జతచేయబడిన మెట్లు; పడమర: శూన్యాకాశము; ఉత్తరం: శూన్యాకాశము వైపు జతచేయబడిన లిఫ్ట్.
తేది: 19-12-2023, ప్రదేశం: నరసరావుపేట   సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

HINDUJA HOUSING FINANCE
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015. సిఐఎన్: U65922TN2015PLC10093
www. hindujahousingfinanace.com
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 8(5)& 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి అమ్మకపు ప్రకటన.   తేది: 23.12.2023
టు,
1. శ్రీ యోగేశ్ కుమార్ అవస్తి, తండ్రి శ్రీ విజయ్ కుమార్, (రుణగ్రహీత)
2. శ్రీ విజయ్ కుమార్ అవస్తి, తండ్రి లభా శంకర్, (సహ-రుణగ్రహీత)
నివాసం: 24-10-25, రాయి భాదూర్ బిల్డింగ్, ఆర్. అగ్రహారం, గుంటూరు జిల్లా, అర్బన్, గుంటూరు, ఏ.పి.-522003.
విషయం: సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ చే సెక్యూర్డ్ అసెట్ అమ్మకం.
రెఫరెన్స్: రుణ ఖాతా నం. . APNWDNJDAIA000000023.
డియర్ మేడం(స్)/ సర్(స్),
నేను అధీకత అధికారిగా సూచించబడిన, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి సెక్యూరిటైజేషన్ చట్టంగా పిలువబడును) క్రింద రూపొందించిన ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 2(ఎ) క్రింద మెసర్స్ హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దీని కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా, మరియు బ్రాంచి ఆఫీసు: 54-20-10/1ఎ, ఫ్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఏ.పి. (ఇందు తదుపరి సెక్యూర్డ్ క్రెడిటర్‌గా పిలువబడును), వారిచే ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)& 9(1) క్రింద మీకు ఈ నోటీసు జారీచేయబడుతుంది.
1) మీకు పంబడిన దిగువ పేర్కొన్న షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి ("సెక్యూర్డ్ అసెట్")కు సంబంధించి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద తేది: 24.02.2023 నాటి స్వాధీనతా ప్రకటనను దయచేసి పరిశీలించండి మరియు సెక్యూర్డ్ అసెట్ యొక్క నిర్ణీత ప్రదేశం వద్ద కూడా అతికించబడినది మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క నియమాల క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ చేత 26.02.2023న దినపత్రికలు అనగా., 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి' దినపత్రికల్లో సదరు నోటీసు ప్రచురించబడినది.
2) తదుపరి చెల్లించు తేదీ వరకు పూర్తి బకాయిలను మీరు హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌కు చెల్లించగలరు మరియు అందుకు సార్ఫసీ యాక్ట్ యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం సెక్యూర్డ్ అసెట్స్ యొక్క దిగువ పేర్కొన్న భాగంను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ విక్రయించుటకు ప్రతిపాదిస్తుంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ విక్రయించదలచింది. గరిష్ట బిడ్/కొనుగోలు ధర ఏదైతే నిర్ణయించిన రిజర్వు ధర రూ. 42,00,000/- (రూపాయలు నలభై రెండు లక్షలు మాత్రమే)కు తగ్గకుండా ఉన్న ఆఫర్స్ ఇచ్చిన ఆసక్తిగల కొనుగోలుదారులలో ఒకరికి సెక్యూర్డ్ అసెట్ విక్రమించబడుతుంది. సీల్డు బిడ్/ ఆఫర్లు దాఖలుచేయుటకు చివరి తేది 08.01.2024 మరియు వేలం తేది 10.01.2024. వేలం ప్రకటన రెండు దినపత్రికల్లో అనగా., 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' & 'ప్రజాశక్తి' లలో వరుసగా 24.12.2023న ప్రచురించబడుచున్నది కూడా.
3) ఇందుమూలంగా మేము మీకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు యొక్క 15 రోజుల్లోగా పూర్తి రుణ మొత్తాలు 19.12.2023 నాటికి సరాసరిగా రూ.99,02,396/- (రూపాయలు తొంబై తొమ్మిది లక్షల రెండు వేల మూడు వందల తొంబై రెండు మాత్రమే) లను మీచే పొందిన రుణంకు సంబంధించి రుణ ఒప్పందాలు & ఇతర పత్రాలలో కలిగియున్న నియమాలు& నిబంధనల ప్రకారం తదుపరి వడ్డీ, పెనల్ వడ్డీ, ఖర్చులు& దానిపై చార్జీలుతోసహా ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, క్రింది సంతకందారు వేలం/ ప్రైవేట్ ట్రీటీ లో దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించుదురు. గతంలో కూడా వేలం నిర్వహించబడినది కాని రిజర్వు ధరకు సమానమైన బిడ్ వేయబడలేదు. ఒకవేళ మీరు పూర్తి బకాయిలను చెల్లించ కుంటే మీకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండానే మరియు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను ప్రైవేట్ ట్రీటీ అనుసరించి విక్రయించబడుతుంది. మీరు గమనించాల్సింది ఏమనగా, సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం ప్రక్రియలను సర్దుబాటుచేసిన తరువాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌కు మీచేత చెల్లించాల్సిన రుణ మొత్తాలలో ఏవేని తక్కువ పడిన మీ నుండి వాటిని రికవరీచేయబడుతుంది.
స్థిరాస్తి (సెక్యూర్డ్ అసెట్) వివరణ గుంటూరు జిల్లా, త్రిపురమల్లు వీధి, బ్లాక్ నం:4 లో గల టౌన్ సర్వే నం: 381, డోర్ నం.16-19-71, పాత అసెస్మెంట్ నం: 22453, ప్రస్తుత అసెస్మెంట్ నం.1021078411తో 120.0చ.గ.లు (62చ.గ.లు + 58చ.గ.లు) విస్తీర్ణంతో (గ్రౌండ్ + రెండు పై అంతస్తుల నిర్మాణంతో ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ మొత్తం. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ గల్లీ బజార్, పడమర: జి. వెంకట రత్నం గోడ,దక్షిణం: గల్లీ బజార్, ఉత్తరం: టి. వెంకట రమణ ఆస్తి.
తేది: 24.12.2023, ప్రదేశం: గుంటూర్   సం/- (అధీకృత అధికారి), హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

బాలోత్సవం

పాఠశాల గడప తొక్కని వ్యక్తి, తాను నిష్ణాతుడైన కళలో ఎవరి వద్దా శిక్షణ పొందని వ్యక్తి-1940లలో, తన పదహారేళ్ల వయస్సులో మాతృభాషలో సొంతంగా 'బానిస పిల్ల' అనే కామిక్ పుస్తకాన్ని సృష్టించాడు. అందులోని కథ, బొమ్మలు ఆయనవే. ఆయన... దేవులపల్లి కృష్ణశాస్త్రి కుమారుడు బుజ్జాయి (సుబ్బరాయ శాస్త్రి). నవ కవితా చక్రవర్తి అన్న పేరున్న దేవులపల్లి తన కుమారుడ్ని ఏ పాఠశాలకూ పంపలేదు. తన కిష్టమైన ఊహాలోకంలో ప్రయాణం చేసే అవకాశాన్నిచ్చాడు. ఆ స్వేచ్ఛే సుబ్బరాయ శాస్త్రిని ఒక సృజనకారుడిగా మార్చింది. సహజంగా చిన్నతనంలో వుండే ఈ జిజ్ఞాస, కొత్త విషయాలు తెలుసుకోవాలనే తృష్ణ, ప్రశ్నించే స్వభావం వంటివి సృజనశీలుర చరిత్రలను పరిశీలిస్తే అనేకం తారసపడతాయి. 'ఆ చిన్నారి లాంటి అందమైన/ ప్రకృతి సిద్ధమైన/ ఒక కవితను/ నేను రాయగల వాడినైతే...' అంటాడు ఠాగూర్. సహజసిద్ధమైన అందం, స్వేచ్ఛ, నవ్యత మిళితమైన చిన్నారిలా తన కవిత వుండాలనుకుంటాడు ఆయన. చిన్నారుల్లో కల్మషం వుండదు, నటన వుండదు, కపటం వుండదు. తమకు తోచినట్లు, చేయాలనుకున్నది స్వతంత్రంగా చేసేస్తారు. 'మెరుపు మెరిస్తే,/ వాన కురిస్తే,/ ఆకసమున హరివిల్లు విరిస్తే/ అవి మీకే అని ఆనందించే/ కూనల్లారా' అంటాడు మహాకవి శ్రీశ్రీ. పెద్దలు కూడా పిల్లల్లా వారిలో కలిసిపోగలిగితే... ఆ చిన్నారుల్లోని సృజనాత్మకత, వాస్తవికత అర్థమౌతాయి.

నేడు ఆటపాటలు, విజ్ఞానదాయక కార్యక్రమాలు కనుమరుగై బాలలు యాంత్రికంగా తయారవుతున్నారు. ప్రగతి అంటే ఒక్క సాంకేతిక ప్రగతే కాదు. సామాజిక అంతరాత్మ ఇంకా అనాగరిక దశలోనే వుంది. చిన్నారులు సమాజ సంపద. ఆ సంపదను కాపాడుకోవాలి. చదువు, మార్కులే ప్రాతిపదిక కాకుండా మనోవికాసాన్ని పాదుకొల్పే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. 'ఈకలు పీకి/ రెక్కలు కత్తిరించి పౌల్ట్రీ ఫామ్‌ల్లో/ పెంచితే../ బాల్యం విరబూస్తుందంటారా?' అని ప్రశ్నిస్తారు కవయిత్రి సుజాత. పౌల్ట్రీఫామ్‌ల్లోని కోళ్లలా, ట్రిమ్మింగ్ చేసిన మొక్కల్లా కాదు... పిల్లలను స్వేచ్ఛగా ఎదగనివ్వాలి. సృజనాత్మక ఆలోచనలకు చోటివ్వాలి. ఈ దిశగా అడుగులు వేస్తోంది 'అమరావతి బాలోత్సవం వేదిక'. నేటి విద్యావిధానంలో పిల్లలు ఎదుర్కొంటున్న ఒత్తిడి నుంచి బయటపడేందుకు బాలోత్సవాలు ఒక వేదికగా మారాయి. 1955 నుంచి 1990 వరకు ప్రభుత్వ అధీనంలో వున్న విద్యారంగం...ఆ తర్వాత కార్పొరేట్ రంగం చేతిలోకి వెళ్లింది. దాని ఇరుకైన తరగతి గదులు, ర్యాంకుల వెంట పరుగులు... పిల్లల్లోని సజనను మసకబార్చింది. నేటి విద్యావిధానంలో తమ ఆసక్తిని వెల్లడించే అవకాశం లేక ఒత్తిడికి లోనవుతున్నారు. అమరావతి బాలోత్సవం పేరిట ఆరేళ్ల క్రితం ఏర్పడిన సంస్థ పిల్లలను విద్యతో పాటు వికాసవంతులుగా తయారు చేసేందుకు కృషి చేస్తోంది. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 40 చోట్ల బాలోత్సవాలు నిర్వహించారు. 'సోక్రటీస్ వేదాంతం, న్యూటన్ సిద్ధాంతం, పైథాగరస్ థీయరీలు/ ఏవైనా ఎన్నైనా ఆటలలో ఆడుతాం, పాటలలో పాడుతాం' అంటూ కదులుతున్నారు చిన్నారులు. దేశభక్తి చాటే నాటికలు, గేయాలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కోలాటం, జానపద, శాస్త్రీయ నృత్యాలు... ముందుగానే సంక్రాంతి తెచ్చి సందడి చేశాయి.

పిల్లలు ఎలక్ట్రానిక్ పరికరాలకు బానిసలైపోతున్న తరుణంలో మానసిక వికాసాన్ని కలిగించే ఇలాంటి కార్యక్రమాలు వారిలో నిద్రాణమైన ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయి. నచ్చిన రంగంలో తమ సృజనాత్మకతను ప్రదర్శించేందుకు, కొత్త కొత్త ఆలోచనలతో తమ వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకునేందుకు పిల్లలను ప్రోత్సహించాలి. తాము సాధించలేని లక్ష్యాలను సాధించే పనిముట్లుగానో, తమ వారసత్వాన్ని కొనసాగించే సొత్తుగానో తల్లిదండ్రులు భావిస్తుంటారు. అందుకే అంటాడు ఖలీల్ జిబ్రాన్-'మీ పిల్లలు మీ పిల్లలు కారు/ తాము ఇష్టపడే తమదైన జీవితానికి పిల్లలువారు/...మీరు మీ ప్రేమను వారికి ఇవ్వవచ్చునేమోగాని/ మీ ఆలోచనలను వారికి ఇవ్వలేరు/ ఎందుకంటే/ వారికి తమదైన ఆలోచనలుంటాయి/ మీరు మీ కలలో కూడా దర్శించలేని/ భావి సౌధాలలో వారి ఆత్మలు నివసిస్తుంటాయి' అని. వారి సృజనకు మెరుగుపట్టాలి. ఆలోచనకు ప్రోత్సాహమివ్వాలి. 'చిట్టిపొట్టి చిన్నారులు పారిజాతాలు/ రేపటి వెలుగులకై విరిసే పోరుజాతాలు' ఓ కవి అన్నట్లుగా-విలుకాడి చేతిలోని ధనుస్సు నుంచి లక్ష్యాన్ని ఛేదించే బాణాలై దూసుకుపోతారు.

మహనీయుల మాట

తప్పులు సరిదిద్దుకునే
స్వేచ్ఛ లేకపోతే...
స్వేచ్ఛ ఉన్నా దానికి
ఏమాత్రం అర్థం ఉండదు.

- కస్తూర్బా గాంధీ

కేంద్రం పూర్తి పెత్తనంలోకి ఎన్నికల కమిషన్

తెలకపల్లి రవి

దేశంలో ప్రజాస్వామిక విలువలను వమ్ము చేయడమే గాక రాజ్యాంగ వ్యవస్థల మూల స్ఫూర్తిని కూడా దెబ్బ తీస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నో నిరంకుశ చర్యలకు పాల్పడింది. ఈ క్రమంలో బాహాటంగా బరితెగించి వ్యవహరించినవి కొన్నయితే అచ్చంగా చట్టబద్ధంగా చట్టం కోసమే చేస్తున్నట్టు కనిపిస్తూ చాప కింద నీరులా అనుకున్న పని కానిచ్చిన అతితెలివి వేషాలు అనేకం. ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియకు సంబంధించి పార్లమెంటులో ఇటీవల బిల్లు ఆమోదింపచేసుకోవడం ఈ రెండవ కోవలోకి వస్తుంది. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆదేశాల అమలు కోసం ఈ చట్టం చేసినట్టు ప్రభుత్వం చెప్పుకుంది. కానీ వాస్తవానికి అక్షరాలా ఆ తీర్పు ప్రభావం లేకుండా చేయడానికీ అందులోని కీలక అంశాలను తిరస్కరిస్తూ చేసిన శాసనం ఇది. 140 మంది ఎంపీల సస్పెన్షన్, దాన్ని కప్పిపుచ్చడం కోసం ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌ను అనుకరించారనే గగ్గోలు నేపథ్యంలో కీలకమైన ఈ శాసనం మరుగున పడిపోయింది. వాస్తవానికి అది భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడ్డలి పెట్టులాంటిది. ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఎన్నికల ప్రక్రియకు ఆధ్వర్యం వహించే ఎన్నికల కమిషన్ నియామకం ప్రధాని ఇష్టారీతికి వదిలేసే దుర్మార్గమది. ఇదంతా సుప్రీంకోర్టు చెప్పినట్టు చెప్పడం మరింత విపరీతం. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామక షరతులు, సర్వీసు పదవీ నిబంధనలు) బిల్లు 2023 పేరిట వచ్చిన ఈ బిల్లును రాజ్యసభ డిసెంబర్ 12న ఆమోదించింది. ప్రధాన మంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, ప్రధాని నియమించే మరో కేంద్రమంత్రి సభ్యులుగా కమిటీ ఈ ఎంపిక కోసం రాష్ట్రపతికి పేరు సిఫార్సు చేస్తుంది. ఇప్పటికే కార్యదర్శులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన వారే ఈ పదవికి అర్హులుగా వుంటారు. అంటే నియమించే కమిటీలో ప్రధాని మాట అమలవుతుంది. నియామకానికి అర్హులైన వారు కూడా ఆ ప్రభుత్వంలో పనిచేసిన వారే అయివుండాలి. ఇక ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి గురించి చెప్పేదేముంది (ఒకసారి సిఇసిగా పని చేశాక మరో పదవి చేపట్టరాదని మాత్రం ఇందులోవుంది.)? ఈ బిల్లు సభ ముందుకు రావడానికి ముందు జరిగిన తతంగం మరింత కీలకమైంది.

రాజ్యాంగం, రాజకీయానుభవాలు

రాజ్యాంగం 324వ అధికరణం ఎన్నికల కమిషనర్‌ను రాష్ట్రపతి నియమిస్తారని మాత్రమే పేర్కొంది. అయితే ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుతంగా జరిగితేనే ప్రజాస్వామ్యం అన్నపదానికి అర్థముంటుంది. దీర్ఘకాలం పాలన చేసిన కాంగ్రెస్ హయాంలోనే ఎన్నికల కమిషన్ల తీరు విమర్శలకు గురైంది. ఇందిరా గాంధీ హయాంలో ఎన్నికల, ఉప ఎన్నికల నిర్వహణ వాయిదా, కేంద్ర బలగాల వినియోగం వంటివి విమర్శల పాలైనాయి. 1972లో పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం, వామపక్షాలను అధికారంలోకి రాకుండా చేయడానికై సైన్యాన్ని దింపి రిగ్గింగ్ చేసినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. చాలాసార్లు శాసనసభలను ముందే రద్దు చేయడం కూడా విమర్శల పాలైంది. ధనబలం, ఫిరాయింపులు వంటి అనైతికత తాండవించడం మొదలైంది. కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసిన హెచ్‌ఎన్ బహుగుణ, వి.పి.సింగ్ వంటి వారు ఉప ఎన్నికలు కోరితే వాటిని వాయిదా వేస్తూ రద్దు చేస్తూ ఇష్టానుసారం వ్యవహరించడం కూడా దేశం చూసింది. అప్పట్లో ఒకే ఎన్నికల కమిషనర్ వుండేవారు. అద్వానీ రథయాత్ర తర్వాత వి.పి.సింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేసిన తర్వాత కీలుబొమ్మ చంద్రశేఖర్ సర్కారు వచ్చింది. ఆ సమయంలో ఎన్నికల కమిషనర్‌గా వివిఎస్ రమాదేవికి అర్హతలున్నా కాదని టిఎన్ శేషన్‌ను చేశారు. ఎన్నికల కమిషన్ అధికారాలను మొదటి సారి గట్టిగా ఉపయోగించిన శేషన్‌ను ఆదర్శంగా చెబుతుంటారు. కొన్ని విషయాల్లో అయన పాలక పార్టీలను అదుపు చేసిన మాట నిజమేగాని తనే ఒక నిరంకుశ కేంద్రంగా మారిపోయారు. మత రాజకీయాలను ఎన్నడూ పట్టించుకోలేదు. పార్టీల, ప్రభుత్వాల రాజ్యాంగ బద్ధమైన హక్కులను కూడా భంగపరిచారు. ఆ సమయంలో తనను తొలగించే అవకాశం లేదు గనక మరో ఇద్దరు అదనపు కమిషనర్లను నియమించడం ద్వారా అదుపు చేయాల్సి వచ్చింది.

సిఇసిపై సుప్రీం కీలక తీర్పు

తర్వాతి కాలంలో వివిధ ప్రభుత్వాల హయాంలో ఈ తీరు మారిందని కాదు గానీ మోడీ హయాంలో మిగిలిన రంగాలలో వలెనే ఇక్కడా ఏకపక్ష ధోరణి ముదిరిపోయింది. సిబిఐ, ఇడి అధిపతులుగా ఆశ్రితులను నియమించి ప్రతిపక్షాలపై ప్రయోగించే ధోరణి పరాకాష్టకు చేరింది. దీనిపై అనేక సార్లు సంబంధిత వ్యక్తులు, సంస్థలూ కూడా సుప్రీం కోర్టులో సవాలు చేయడం చూశాం. ఎక్కువ సందర్భంలో నచ్చినవారిని అడ్డదోవలో అందలమెక్కించడం మాత్రం ఆగలేదు. పలుసార్లు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని అక్షింతలు వేసినా ఆగ్రహించినా ధోరణి మారింది లేదు. నచ్చిన వాళ్లను నియమించడం, వారికి పదేపదే పదవీ కాలం పొడిగించడం పరిపాటి అయ్యింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విషయంలో ముందే వద్దన్నా వినకుండా నియమించడమే గాక రెండుసార్లు పొడగింపు తీసుకున్నారు. చివరకు ఇదే ఆఖరి సారని హెచ్చరించింది కోర్టు. ఇక మరింత కీలకమైన ఎన్నికల సంఘం విషయంలోనూ ఇదే సమస్య ఎదురైంది. ఏకపక్ష నియామకాలు జరగకుండా ఒక నియామక ప్రక్రియ నిర్దేశించాలని కోరుతూ ఎడిఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) తరపున 2022లో ఒక పిటిషన్ దాఖలైంది. దీన్ని త్రిసభ్య రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుండగానే సిఇసి పదవీ విరమణ వచ్చింది. ఆ సమయంలోనే అరుణ్ గోయెల్ అనే కార్యదర్శి తన పదవినుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం, 24 గంటల్లోనే సిఇసిగా నియమించడం జరిగిపోయాయి. సుప్రీం కోర్టు ఒకవైపున ఈ విషయం విచారిస్తుండగానే ఇంత హడావుడి దేనికని తీవ్ర విమర్శలు వచ్చాయి. సిఇసి పదవీ కాలం ఆరేళు .. లేదా 65 ఏళ్లు నిండడం. ఇందులో ఏ కొలబద్దతో చూసినా గోయెల్ ఎంపికయ్యే అవకాశముండదు. తమ ముందుకు వచ్చిన నాలుగు పేర్లలోనూ గోయెల్ చిన్నవారు గనక తనను నియమించినట్టు అటార్నీ జనరల్ (ఎజి) సమర్థించుకున్నారు. ఈ నియామకాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైనప్పుడు కేంద్రం అధికారాన్ని ప్రశ్నించలేమని కోర్టు చెప్పింది. అయితే ఎడిఆర్ కేసులో దీనిపై సమగ్ర తీర్పు వస్తుందని కూడా సూచించింది. తీరా ఆ కేసు విచారణకు వచ్చినపుడు ప్రభుత్వ నిర్ణయాన్ని ఎజి ఆర్.వెంకట్రామన్ ఏకపక్షంగా సమర్థించారు. రాజ్యాంగం సిఇసి నియామకంపై ఎలాంటి నిర్దేశకాలు చేయలేదని వాదించారు. ఏమీ చెప్పనప్పుడు మరింత జాగ్రత్తగా వుండాలని, దీనిపై ఏవైనా మార్గదర్శకాలు ఇస్తామని సుప్రీం కోర్టు చెప్పగా అలా జోక్యం చేసుకోవాలని న్యాయ వ్యవస్థకు అధికారం ఇవ్వలేదని కూడా ఆయన అభ్యంతరం చెప్పారు. రాజ్యాంగం ఈ విషయంలో మౌనం పాటించింది గనక కోర్టులు చేయడానికి లేదన్నారు. జస్టిస్ జోసఫ్ అధ్యక్షతన గల ధర్మాసనం దీనిపై తీర్పునిస్తూ సిఇసి నియామకంలో అనుసరించాల్సిన సూత్రాలపై పార్లమెంటు చట్టం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇచ్చిన తీర్పులో న్యాయమూర్తి రాజ్యాంగం సిఇసి కి ఎంత ప్రత్యేక స్థానం ఇచ్చిందో అంబేద్కర్ మాటల్లోనే ప్రస్తావించారు. ప్రజాస్వామ్యం అంటేనే ఎన్నికలు సక్రమంగా జరగడమనీ, దానికి ఎన్నికల సంఘం కీలకమని అంబేద్కర్ అప్పట్లో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్తు చర్చలో ఈ నియామకంపై నిబంధనలు నిర్దిష్టంగా వుండాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతూ ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన సమగ్ర సవరణ ఆ సందర్భంలో జరిగిన చర్చ వివరంగా పొందుపర్చారు. కాగ్ వంటి వాటితో పోలిస్తే ఎన్నికల సంఘం అత్యంత ముఖ్యం గనకే అందుకు ప్రత్యేక నియామక పద్ధతిని రాజ్యాంగం చెప్పిందనీ, ఇందుకు స్వతంత్రత అనేది కొలబద్ద అని స్పష్టం చేశారు. సిఇసి కార్యనిర్వాహక వర్గానికి లోబడి వుండకూడదనేది కీలకసూత్రం. పార్లమెంటు చట్టం చేసేలోగా కూడా స్వతంత్రత కాపాడేందుకు గాను ప్రధాని ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ రాష్ట్రపతికి సూచనను చేయాలని నిర్దేశించారు.

> ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆదేశాల అమలు కోసం ఈ చట్టం చేసినట్టు ప్రభుత్వం చెప్పుకుంది. కానీ వాస్తవానికి అక్షరాలా ఆ తీర్పు ప్రభావం లేకుండా చేయడానికీ అందులోని కీలక అంశాలను తిరస్కరిస్తూ చేసిన శాసనం ఇది. 140 మంది ఎంపీల సస్పెన్షన్, దాన్ని కప్పిపుచ్చడం కోసం ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్‌ను అనుకరించారనే గగ్గోలు నేపథ్యంలో కీలకమైన ఈ శాసనం మరుగున పడిపోయింది. వాస్తవానికి అది భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడ్డలి పెట్టు లాంటిది. ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఎన్నికల ప్రక్రియకు ఆధ్వర్యం వహించే ఎన్నికల కమిషన్ నియామకం ప్రధాని ఇష్టారీతికి వదిలేసే దుర్మార్గమది. ఇదంతా సుప్రీంకోర్టు చెప్పినట్టు చెప్పడం మరింత విపరీతం.

తీర్పుకు తూట్లు పొడిచిన కేంద్రం

కోర్టు చెప్పినట్టే తాము కొత్త చట్టం తెచ్చామని కేంద్రం వాదించడం తీర్పును అపహాస్యం చేయడమే. ఎందుకంటే ఏ తీర్పులోనైనా రెండు భాగాలుంటాయి. ఒకటి ఒబిటర్ డిక్టా, రెండు రేషియో డిసిడెండి. మొదటిది ఆదేశపూర్వకం. తప్పక అమలు చేయాలి. రెండోది ఆ తీర్పునకు మూలమైన స్ఫూర్తి వివరణ. ఈ తీర్పులో కేంద్రం చట్టం చేయాలన్నది ఆదేశమైతే సిఇసి స్వతంత్రత కాపాడాలనేది స్ఫూర్తి. సాక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తిని భాగస్వామిగా చేయడం ద్వారా సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. అయినా మోడీ సర్కారు ఏవో పొంతనలేని వాదనలతో బిల్లు తీసుకొచ్చింది. ప్రధాన న్యాయమూర్తిని భాగస్వామిగా వుంచాలని కోర్టు సూచనగా చెబితే దాని బదులు ప్రధాని నియమించే కేంద్ర మంత్రికి సభ్యత్వం కల్పించింది. ప్రతిపక్ష నాయకుడికి నామక: స్థానం కల్పించినా మెజారిటీ వారికే వుంటుందనేని స్పష్టం. అంతేగాక కార్యదర్శి హోదా కలిగిన వారేనని చెప్పడం కూడా ఎంపికను పరిమితం చేసింది. ఇక ఎంపికయ్యేవారికి ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేకాభిమానం చూపినట్టు వుండకూడదని కూడా కోర్టు చెప్పింది. కాని ఇక్కడ కావలిసిన వారినే తీసుకోవడం ద్వారా వారు లోబడి వుండాల్సిన పరిస్థితి కల్పించబడింది. ప్రధాన కమిషనరుగా నియమించబడేవారికి సుప్రీంకోర్టు జడ్జిలతో సమానంగా జీతభత్యాలు వుండాలని తీర్పులో చెబితే ప్రభుత్వం మొదట కార్యదర్శి స్థాయి వేతనం మాత్రమే ప్రతిపాదించింది. ప్రతిపక్షాల విమర్శల తర్వాతనే దాన్ని ఆ స్థాయికి చేరుస్తూ సవరణ తెచ్చారు. సిజెఐ కూడా సభ్యుడుగా వుండాలని వచ్చిన సవరణను సభ తోసిపుచ్చింది. కమిషన్ సభ్యులకు విధి నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలకుగాను కేసులు పెట్టే అవకాశం, తొలగింపు అధికారం లేకుండా చేయాలన్న సూచనను కూడా ఆమోదించలేదు. ఒక్క సిఇసికి మాత్రమే సుప్రీం కోర్టు జడ్జిల తరహాలో కేసుల నుంచి రక్షణ కల్పించబడింది. కోర్టుల జోక్యం కన్నా రాజకీయ జోక్యమే ఎన్నికల సంఘానికి సవాలు గనక ఆ ఒత్తిడి అలాగే వుంటుందన్న మాట. ఈ విధంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించి ఎన్నికల సంఘ బిల్లు తెచ్చారని ఎంపీలు విమర్శించగా రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ ఆగ్రహించారు. సభలో మనం స్వతంత్రంగా నిర్ణయాలు చేయాలిగాని ఎవరి పెత్తనం మనపై వుండరాదని సూక్తులు చెప్పారు. వాస్తవంగా జరిగింది వేరు. అన్ని విధాల కేంద్రానికి లోబడి వుండేలా ఎన్నికల కమిషనర్ల నియామకానికి రంగం సిద్ధమైంది. ఇక ఎన్నికల స్వతంత్ర నిర్వహణ మరింత ప్రశ్నార్థకమవుతుంది.

హామీలు మరచిన సర్కారు!

పోరాటం

కె. ఉమామహేశ్వరరావు

> ఈ వాగ్దానాల అమలు కోసం రాష్ట్రంలోని 123 నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పరిధిలోకి వచ్చే సుమారు 46 వేల మంది పారిశుధ్య కార్మికులు గత నాలుగున్నరేళ్లుగా అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. ఇంకో మూడు నాలుగు నెలల్లో ఎన్నికల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు గోదాలోకి దిగిపోయాయి. 'మాట తప్పం, మడమ తిప్పం...అంటూ మీరిచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా ఎన్నికలకు ఎలా వెళ్తారు?' అని ప్రశ్నిస్తూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు సైరన్ మోగించారు.

'ఇంకో ఆరు నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది. మన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తాం. టైం స్కేలు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన జీతం అమలు చేస్తాం. వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తాం...' అంటూ గత ఎన్నికలకు ముందు సంకల్ప పాదయాత్రలోనూ, శాసనసభలోను ప్రతిపక్ష నాయకుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెల 26వ తేదీ నుండి ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ వాగ్దానాల అమలు కోసం రాష్ట్రంలోని 123 నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పరిధిలోకి వచ్చే సుమారు 46 వేల మంది పారిశుధ్య కార్మికులు గత నాలుగున్నరేళ్లుగా అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. ఇంకో మూడు నాలుగు నెలల్లో ఎన్నికల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు గోదాలోకి దిగిపోయాయి. 'మాట తప్పం, మడమ తిప్పం...అంటూ మీరిచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా ఎన్నికలకు ఎలా వెళ్తారు?' అని ప్రశ్నిస్తూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు సైరన్ మోగించారు.

పాలకులందరిదీ ఒకటే దారి

అధికార పీఠం ఎక్కే ముందు చెప్పే మాటలకు తీరా గద్దెనెక్కిన తర్వాత అనుసరించే విధానాలకు పాలకులందరిది ఒకటే దారి! "తెలుగుదేశం పార్టీని గద్దెనెక్కిస్తే రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తాం" అంటూ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ప్రకటించింది టిడిపి. తర్వాత ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మొండి చేయి చూపింది. కనుక తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు నాడు ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి గారు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఊరూవాడతో పాటు అసెంబ్లీలోను ఊదరగొట్టారు. గత నాలుగున్నరేళ్లుగా ఔట్‌సోర్సింగ్ కార్మికులు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారు. వారి ఆశలను గత టిడిపి ప్రభుత్వం మాదిరిగానే వైసిపి ప్రభుత్వం కూడా అడియాసలు చేసింది.

ప్రభుత్వ ఫ్లాప్ సినిమా ఆప్కాస్

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వచ్చీ రాగానే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఆప్కాస్ పేర శఠగోపం పెట్టింది. గతంలో మధ్యవర్తి కాంట్రాక్టర్ ద్వారా పని చేసిన కార్మికులను దోపిడీ నుండి విముక్తి చేసేందుకు ఆప్కాస్ తెస్తున్నామంటూ 2019 ఆగస్టు 15వ తేదీన ప్రారంభించారు ముఖ్యమంత్రి గారు. ప్రతి పట్టణంలో ఉన్న మధ్య దళారీల బెడదైతే తొలగిపోయింది కానీ వైసిపి ప్రభుత్వం ద్వారా కొత్త సమస్యలు కార్మికులను చుట్టుముట్టాయి. అందుకు ఉదాహరణ గతంలో మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ పద్ధతి అమలులో లేదు. ఆప్కాస్ వచ్చాక రిటైర్మెంట్ విధానాన్ని బలవంతంగా కార్మికులపై రుద్దారు. ఆప్కాస్ మున్సిపల్ కార్మికులతో పాటు ఇతర డిపార్ట్‌మెంట్లలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ ఉద్యోగులుగా నమోదు చేశారు. ఉద్యోగులకు అమలు చేస్తున్న జీతభత్యాలు, సరెండర్ లీవులు, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి పథకాలు ఏవీ వీరికి వర్తింపచేయలేదు. పేరు గొప్ప ఊరు దిబ్బలాగా తయారైంది ఔట్‌సోర్సింగ్ కార్మికుల పరిస్థితి. ఆప్కాస్‌లో ఉద్యోగులుగా నమోదు చేసినందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎగిరిపోయాయి. పిల్లలకు అమ్మ ఒడి, ఫీజు రీయంబర్స్‌మెంట్, కుటుంబ సభ్యులకున్న వితంతు/వృద్ధాప్య పెన్షన్ దారులకు పెన్షన్ కట్ చేశారు. దీనితో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, కరెంట్ చార్జీలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు, చెత్త పన్ను వంటివి కార్మికుల నెత్తిన బండలుగా మారాయి. ముఖ్యమంత్రి గారు నవరత్నాలు ప్రారంభిస్తూ పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన హామీ అటకెక్కింది.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఒకటేనన్నారే!

అధికార పీఠం ఎక్కక ముందు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఒక్కటే, పేరులోనే తేడాలు తప్ప. చదువులు విధులు ఒక్కటే అన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. అయితే ముఖ్యమంత్రి అయ్యాక అందుకు విరుద్ధంగా కాంట్రాక్టు కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేస్తూ ఔట్‌సోర్సింగ్ కార్మికులను గాలికొదిలేశారు. దసరా సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తూ జీవో నెంబర్ 114ను జారీ చేసే సందర్భంలో తమకు కూడా తీపి కబురు వస్తుందని ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ వేయి కళ్ళతో ఎదురు చూశారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం కటాక్షించలేదు. గత టిడిపి ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వం రెండింటికి తేడా కనిపించడంలేదు. దొందూ దొందే చందంగా వుంది.

చర్చలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

ఈ సమస్యపై మున్సిపల్ రంగంలోని అన్ని సంఘాలు కలిసి 2022 జులై 11 నుంచి 15వ తేదీ వరకు సమె నిర్వహించాయి. ఈ సమ్మెకు ముందు జులై ఏడో తేదీన డిఎస్‌ఏ ఆధ్వర్యంలోనూ, సమ్మె ప్రారంభమైన జులై 11వ తేదీ ఇరువురు మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, బొత్స సత్యనారాయణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి నేతృత్వంలో అన్ని సంఘాలతో సచివాలయంలో చర్చలు జరిగాయి. 2022 జనవరి నుండి జీతాలు 3000 రూపాయలు పెరిగాయి కనుక హెల్త్ అలవెన్స్ రూ.6000 కాకుండా రూ.3000 మాత్రమే చెల్లిస్తామంటూ ప్రభుత్వం మెలిక పెట్టింది. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో ఆర్టీ నెంబర్ 30 సవరించి వాటర్ సప్లై, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఫైన్ దళం మొదలగు ఎనిమిది కేటగిరీలకు కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జీతాలు చెల్లిస్తామని, పబ్లిక్ హెల్త్ పరిధిలోకి వచ్చే చెత్త తరలించే వాహన డ్రైవర్లు మలేరియా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ చెల్లిస్తామని, పారిశుధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా సంక్షేమ పథకాల అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. పారిశుధ్య కార్మికులకు రూ.6000 హెల్త్ అలవెన్స్ మాత్రమే చెల్లిస్తూ మంత్రి గారు ఏకపక్షంగా ప్రకటించి ఇంజనీరింగ్ కార్మికులకు ద్రోహం చేశారు. అప్పటివరకు పారిశుధ్య కార్మికులకు అమలైన సంక్షేమ పథకాలను 2022 ఆగస్టు ఒకటో తేదీ నుండి ఎత్తివేశారు.

హామీల అమలు కోసం సమరశీల పోరాటాలు

పట్టణాల విస్తరణ మేరకు పని భారం పెరిగి కార్మికులు అవస్థలు పడుతుంటే సిబ్బంది సంఖ్యను పెంచాలని కార్మికులు నిలదీస్తున్నారు. సిబ్బందిని పెంచుకునేందుకు మాకు అనుమతి ఇవ్వండి అంటూ 44 మున్సిపాలిటీలు ఆర్థిక శాఖకు మొరపెట్టుకొని ఏళ్లు గడుస్తున్నా అనుమతి ఇవ్వడం లేదు. రోడ్లమీద పని చేయాల్సిన కార్మికులను అధికారులు డ్రైవర్లు గాను ఇతర పనుల కోసం పెద్ద సంఖ్యలో వినియోగించుకుంటున్నారు. దీనివల్ల వీధుల్లో పని చేస్తున్న కార్మికులపై మోయలేని పని భారం పడుతున్నది. దీనితోపాటు జీవో నెంబర్ 30 సవరణ, పబ్లిక్ హెల్త్ పరిధిలోని వారికి హెల్త్ అలవెన్స్, ముఖ్యమంత్రి హామీలైన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్, సిపిఎస్ రద్దు డిమాండ్ల సాధన కోసం సిఐటియు అనుబంధ సంఘం మే, జూన్ మాసాల్లో రాష్ట్రవ్యాప్తంగా రెండు బస్సుయాత్రలు నిర్వహించింది. ఆగస్టులో మున్సిపల్ కార్యాలయాల ముట్టడి, జిల్లా కలెక్టరేట్ల ముట్టడి మిలిటెంట్‌గా జరిగాయి. అనేక జిల్లాల్లో మహిళా కార్మికులతో సహా తలలు పగిలి చేతులు విరిగాయి. పోలీసు నిర్బంధం పెద్ద ఎత్తున కొనసాగింది. రాష్ట్రమంతా చర్చనీయాంశంగా మారడంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ సిఐటియు అనుబంధ సంఘంతో ఆగస్టు 10వ తేదీన ప్రత్యేకంగా చర్చలు జరిపారు. గత నాలుగున్నరేళ్లలో 20 నుండి 25 దఫాలు చర్చలు జరిగినప్పటికీ ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదు.

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని డిసెంబర్ 21వ తేదీ తరువాత సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి అధికారులకు సిఐటియు అనుబంధ సంఘం సమ్మె నోటీసులు ఇచ్చింది. మరోవైపు ఏఐటీయూసీ నాయకత్వం కూడా డిసెంబర్ 27 నుండి సమ్మెలోకి వెళ్తామంటూ ప్రకటనలు చేశారు. ఈ సందర్భంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి డిసెంబర్ 14వ తేదీ మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపారు. ప్రధానమైన డిమాండ్లు ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకునే దిశలో చర్చలు జరగలేదు. ఈ నేపథ్యంలో సిఐటియు అనుబంధ సంఘం డిసెంబర్ 26వ తేదీ నుండి నిరవధిక సమ్మె తేదీని ప్రకటించింది. సమ్మెని ఫెయిల్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్థానిక మున్సిపల్ అధికారులను రంగంలోకి దించి మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో జాయింట్ మీటింగులు పెట్టి స్థానిక సమస్యలు పరిష్కరిస్తాం. మీరు సమ్మెలోకి వెళ్ళొద్దంటూ కార్మికులను లొంగదీసుకునేందుకు, బెదిరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులు, హెచ్చరికలను లెక్క చేయకుండా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు సర్వం సన్నద్ధం చేస్తున్నారు. సమ్మె జయప్రదం కావడం కోసం ప్రజల మద్దతు కోరుతున్నారు.

/వ్యాసకర్త ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు), ప్రధాన కార్యదర్శి /

ఆత్మహత్యల భారతం

- రోజుకు 30 మంది అన్నదాతల బలవన్మరణం
- రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు

న్యూఢిల్లీ : 'మా వద్ద డబ్బు లేదు. అప్పు ఇచ్చిన వారు ఇంకెంత మాత్రం ఎదురు చూడబోమని చెప్పేశారు. మేము ఏం చేయాలి? మోడీ జీ...మీరు మీ గురించే ఆలోచిస్తున్నారు. మీరు పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలి. అందుకు గ్యారంటీ ఇవ్వాలి. అప్పు ఇచ్చిన వారు బెదిరిస్తున్నారు. సహకార సంఘం అధికారులేమో అవమానిస్తున్నారు. మేము న్యాయం కోసం ఎవరి దగ్గరికి వెళ్లాలి? మీరు ఎలాంటి చర్యలు తీసుకోనందునే నేను ఈ రోజు ఆత్మహత్య చేసుకుంటున్నాను'......మహారాష్ట్రలోని పూనే జిల్లాలో గత సంవత్సరం బలవన్మరణానికి పాల్పడిన దశరథ్ లక్ష్మణ్ కేదారి ఆఖరి మాటలివి.

కేంద్రంలో నరేంద్ర మోడీ 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ బలవంతంగా ప్రాణాలు తీసుకున్న 1,00,474 మంది రైతులలో కేదారి ఒకరు. అన్నదాతల ఆత్మహత్యలకు సంబంధించిన గణాంకాలను ఇటీవల జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసింది. దీని ప్రకారం గత తొమ్మిది సంవత్సరాలుగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

పట్టించుకోని మీడియా

అన్నదాత మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం అనేది సహజంగానే భావోద్వేగాలకు కారణమవుతుంది. అయితే దురదృష్టవశాత్తూ ఎన్‌సీఆర్‌బీ నివేదికను మీడియా ఎంతమాత్రం పట్టించుకోలేదు. వార్తా ఛానల్స్‌లో దీనిపై చర్చలు కూడా జరగలేదు. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2021లో 10,281 మంది అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు బలవన్మరణానికి పాల్పడితే 2022లో ఆ సంఖ్య 11,290కి పెరిగింది. మహారాష్ట్రలోని విదర్భ, మరట్వాడా ప్రాంతాలలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'జవాన్' రైతుల కడగండ్లను కళ్లకు కట్టినట్లు చూపింది. ఆ చిత్రంలో ఓ రైతు కుటుంబం పంట నష్టపోవడంతో అప్పు తీర్చలేకపోయింది. బ్యాంకుకు చెందిన రుణ వసూళ్ల ఏజెంట్లు ఆ కుటుంబాన్ని అనేక రకాలుగా వేధించారు. దీంతో చివరికి ఆ కుటుంబ యజమాని బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడు.

ఇవన్నీ కారణాలే

ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవడం, కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం, వ్యవసాయ రుణాలు తగ్గిపోవడం....ఇవన్నీ రైతుల ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుండి భారీ సబ్సిడీలు పొందుతూ విదేశాల నుండి ప్రవాహంగా వచ్చిపడుతున్న వ్యవసాయ దిగుమతులతో పోటీ పడడం అన్నదాతకు అసాధ్యమవుతోంది. ఉన్న కష్టాలు చాలవన్నట్లు వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చేసిన మోన్‌శాంటో వంటి బడా కంపెనీల గుత్తాధిపత్యం, జన్యుపరంగా అభివృద్ధి చేసిన ఖరీదైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు పెట్టుబడి వ్యయాన్ని బాగా పెంచేశాయి. రైతులు అటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను, ఇటు మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో మూడున్నర లక్షల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి.

పెరుగుతున్న రుణభారం

ఎన్నికల ప్రచార సందర్భంగా మోడీ అన్నదాతలపై అంతులేని ప్రేమ కురిపించారు. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని రైతులు ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల బలవన్మరణాలు ఎలుగెత్తి చాటుతున్నాయి. దేశంలో అప్పులపాలైన రైతుల సంఖ్య 2013లో 52% ఉంటే 2019 నాటికి 50.2%కి తగ్గిందని ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. అయితే వాస్తవానికి అదే కాలంలో రుణ ఊబిలో కూరుకుపోయిన అన్నదాతల సంఖ్య 9.02 కోట్ల నుండి 9.30 కోట్లకు పెరిగింది. అంతేకాదు...సగటు రుణభారం 1.6 రెట్లు పెరిగింది. ఫలితంగా అన్నదాతలు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.

నీరుకారుతున్న పథకాలు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అండ్ ది ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (ఎంఐఎస్-పీఎస్‌ఎస్), ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) వంటి కీలక వ్యవసాయ పథకాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. పీఎంఎఫ్‌బీవై పథకానికి కేటాయింపులు పెరుగుతూ 2022-23 బడ్జెట్ అంచనాలలో రూ.15,550 కోట్లకు చేరాయి. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుంటున్న రైతుల సంఖ్య కూడా పెరుగుతోంది. 2022-23 రబీ సీజన్‌లో 4.35 కోట్లు, 2023 ఖరీఫ్‌లో 6.89 కోట్ల మంది రైతులు దరఖాస్తు చేశారు. అయితే చెల్లింపులు మాత్రం చాలా తక్కువగా జరిగాయి. 2022-23 రబీ సీజన్‌లో 7.8 లక్షల మంది రైతులకు రూ.3,878 కోట్లు చెల్లించారు. ఈ నేపథ్యంలో పథకం సమర్థత ప్రశ్నార్థకమవుతోంది.

పీఎం-కిసాన్‌కు 2022-23 బడ్జెట్ అంచనాలలో కేటాయింపులు రూ.68,000 కోట్లకు చేరాయి. అయితే ఈ పథకం భూమి ఉన్న రైతులకే తప్ప భూమి లేని వ్యవసాయ కార్మికుల అవసరాలు తీర్చలేకపోతోంది. వాస్తవానికి మన దేశంలో 2019 నుండి వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక చెబుతోంది. స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ఎంఎస్‌పీలను నిర్ణయిస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు.

ఉత్తుత్తి హామీలు, విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు...ఇవన్నీ దేశంలోని అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి నెడుతున్నాయి. వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం నిర్లక్ష్యం చేస్తుండడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వాతావరణ సంక్షోభం కూడా రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తీవ్రమైన వడగాల్పుల కారణంగా పంట నష్టం జరుగుతోంది. దిగుబడులు పడిపోతున్నాయి. ఆర్థిక భారంపై అలుపెరుగని పోరాటం చేయాల్సి రావడం, అనిశ్చిత పరిస్థితులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరగడం...ఇవన్నీ మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా రైతును మరింత కుంగదీస్తున్నాయి. రైతులను ఆత్మహత్యల బారి నుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమస్యకు మూల కారణాన్ని అన్వేషించి, దానిని పరిష్కరించడానికి బదులు ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపై పూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

తగ్గుతున్న కేటాయింపులు

మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ వ్యయంలో వ్యవసాయ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. ఇక రైతు సంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర లేదు. 2014-15 నుండి 2021-22 వరకూ దేశంలో వాస్తవ వేతనాల వృద్ధి రేటు (వ్యవసాయ కార్మికులతో కలిపి) 1% కంటే తక్కువగా ఉండడం గమనార్హం. ఇక గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయింపులు కూడా తగ్గిపోతున్నాయి. 2014-15 బడ్జెట్‌లో ఈ పథకానికి 1.85% నిధులు కేటాయిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయింపులు 1.33%కి తగ్గాయి. ఈ ఏడాది రూ.60,000 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కంటే కేటాయింపులు 33% తగ్గిపోయాయి. మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198% మాత్రమే. ఏటా 100 రోజుల ఉపాధి కల్పించాలన్న లక్ష్యం కూడా నీరుకారిపోతోంది.

వరద బాధితులకు సిపిఎం చేయూత

చెన్నయ్ : తమిళనాడులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెను నష్టం వాటిల్లింది. ప్రధానంగా చెన్నయ్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. నీటి ముంపుతో ప్రజలు సర్వం వదిలేసి కట్టుబట్టలతో వీధిన పడిన పరిస్థితులు కనిపించింది. ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు సహాయక కార్యక్రమాల్లో విస్తృత సేవలందించిన సిపిఎం కార్యకర్తలు, ఇప్పుడు నీటి ముంపు తొలగిన నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో కృషి చేస్తున్నారు. ఒక నెలకు సరిపడేలా బియ్యం, కారం మసాలాలు, ఇతర నిత్యావసర సరుకుల యూనిట్లను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. తిరునల్వేలి జిల్లాలో వరదల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె బాలకృష్ణన్, జిల్లా కార్యదర్శి కె శ్రీరాంతో కూడిన బృందం పరిశీలించింది. బాధితులను ఆదుకునేందుకు నిత్యావసరాల కిట్ల పంపిణీ కార్యక్రమంలోనూ ఈ బృందం పాల్గొన్నది.

ఎర్త్ టెక్నాలజీల ఎగుమతులపై చైనా నిషేధం

బీజింగ్ : అరుదైన భూ ప్రాసెసింగ్ సాంకేతికతల ఎగుమతులను చైనా నిషేధించింది. అరుదైన నేలలను ప్రాసెస్ చేయడంలో ప్రపంచంలోనే నెం స్థానంలో వున్న చైనా వ్యూహాత్మక ఖనిజాలను వెలి తీసే, వెలికి తీసే సాంకేతికతను ఎగుమతి చేయడాన్ని నిషేధించింది. జాతీయ భద్రతను కీలకంగా భావించే సాంకేతికతల జాబితాను చైనా ప్రకటించింది. ఈ జాబితాలోనే ఎర్త్ ప్రాసెసింగ్ టెక్నాలజీని చేర్చేందుకు ప్రజాభిప్రాయాన్ని గత డిసెంబరులోనే చైనా వాణిజ్య శాఖ కోరింది. అరుదైన భూ లోహాలు, మిశ్రమ పదార్థాల ఉత్పత్తి సాంకేతికత ఎగుమతిని కూడా నిషేధించింది. చైనా నుండి అరుదైన ఖనిజాలను కొనుగోలు చేయరాదని యూరప్, అమెరికా నిర్ణయించడంతో పై చర్య తీసుకోవడం అవసరమైంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
మైలవరం బ్రాంచి : సి.యం.ఆర్. కన్వెన్షన్ హాల్ దగ్గర, నూజివీడు రోడ్డు, మైలవరం, ఎపి-521230

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మైలవరం బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002తో చదవబడిన సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మైలవరం బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-01-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1. మెస్సర్స్ దేవ జనరల్ స్టోర్స్, ప్రొ॥ శ్రీమతి వజ్రాల శిరీష, భర్త : సీతారామిరెడ్డి, చిరునామా : డి.నెం. 15-163, రామకృష్ణ కాలనీ, లీలావతి పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521230. **2) తనఖాదారు (లు) : శ్రీమతి వజ్రాల శిరీష,** భర్త : సీతారామిరెడ్డి, చిరునామా : డి.నెం. 15-163, రామకృష్ణ కాలనీ, లీలావతి పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 521230. **3) కో ఆబ్లిగెంట్ (లు) : శ్రీ కల్లం సాయి రెడ్డి,** తండ్రి : బశివిరెడ్డి, డి.నెం. 15-48/2, కోట వెనుక, మైలవరం, ఎన్‌టిఆర్. జిల్లా, ఎపి - 521230

బకాయి మొత్తం : ది. 22-12-2023 నాటికి రూ. 5,95,000/- (అక్షరాలా ఐదు లక్షల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు ది. 22-12-2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : శ్రీమతి వజ్రాల శిరీష గారి పేరిట కృష్ణా జిల్లా, మైలవరం, ఆర్.ఎస్.నెం. 138/1, డి.నెం. 15-3 వద్ద 185 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** జి. సత్యనారాయణ రెడ్డి గారి గోడ స్థలము కొంత వరకు, **దక్షిణం :** జొన్నల కోటిరెడ్డి గారి స్థలము, **పడమర :** 9 అ॥ వెడల్పు జాయింట్ గారి స్థలము, **ఉత్తరం :** జొన్నల సుబ్బమ్మ గారి స్థలము. సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 5495/2012, తేది : 12-09-2012, ఎస్.ఆర్.ఓ. మైలవరం.

రిజర్వు ధర : రూ. 30,35,000/- ధరావత్తు : రూ. 3,03,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీ యం. చంద్రశేఖర్ నాయక్ గారి మొబైల్ నెం. 8128100833, బ్రాంచి Mail ID : ubin0532991@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 22-12-2023
ప్రదేశం : మైలవరం
సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బిజెపి అంటే ఆ ముగ్గురికి భయం

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు భయం అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. శనివారం నాడిక్కడ ఏపి, తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేరని పరిస్థితి నెలకొందన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో లోక్‌సభలో జరిగిన భద్రతా వైఫల్య ఘటన ఉద్దేశ పూర్వకంగానే జరిగినట్లు కనబడుతోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీనికి కేంద్ర హోంమంత్రి అమిత్, ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించాలన్నారు.

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
గుడివాడ బ్రాంచి : గుడివాడ, కృష్ణా జిల్లా

స్వాధీనత ప్రకటన APPENDIX – IV (RULE-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : 1) శ్రీ ఎ.ఎల్. రామచంద్ర** (ఋణగ్రహీత & తనఖాదారు) తండ్రి : సూర్యనారాయణ, 230, టి. ఎస్టేట్ కాంపౌండ్ రేస్ కోర్స్, కోయంబత్తూరు - 641018. **2) శ్రీమతి ఎ. శశికళ** (సహ ఋణగ్రహీత), భర్త : సూర్యనారయణ, 230, టి ఎస్టేట్ కాంపౌండ్ రేస్ కోర్సు, కోయంబత్తూరు - 641018, ఇంటి చిరునామా : డి.నెం. 1-10, ఆర్.ఎస్.నెం. 37, సిద్ధాంతం గ్రామం, గుడివాడ మండలం - 521301. 3) శ్రీమతి జయంతి రామ చంద్ర (హామీదారు) భర్త : ఎ.ఎల్. రామచంద్ర, 230, టి ఎస్టేట్ కాంపౌండ్ రేస్ కోర్సు, కోయంబత్తూరు - 641018 వారు మా గుడివాడ బ్రాంచి నుండి హోమ్ లోన్ అకౌంట్ నెం. 70215631 తాలూకు చెల్లించవలసిన బకాయి సొమ్ము మొత్తం **రూ. 21,06,328/- (అక్షరాల ఇరవై క్కొ లక్ష ఆరు వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు ది. 04-10-2023 నుండి తదుపరి వడ్డీ ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 04-10-2023న** డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 18-12-2023న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / హామీదారుకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి సొమ్ము ది. 17-12-2023 నాటికి మొత్తం **రూ. 21,46,226/- (అక్షరాల ఇరవై ఒక్క లక్ష నలభై ఆరు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు ది. 18-12-2023 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్**, గుడివాడ బ్రాంచి వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీత / హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్.ఎస్.నెం. 37, దగ్గరి డోర్ నెం. 1/10 వద్ద 1322.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు అందలి నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్. **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజారు, **దక్షిణం :** ఎ. శశికళ గారి స్థలము, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** పంచాయితీ బజారు.

తేది : 18-12-2023
ప్రదేశం : గుడివాడ
సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया यూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
నున్న బ్రాంచి : నున్న, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521212

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : 1) ఎస్.వి.ఆర్. ఇండస్ట్రీస్, ఆర్.ఎస్.నెం. 110/1, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, చొప్పరామిట్ల గ్రామం, ఆగిరిపల్లి, ఏలూరు జిల్లా, ఎపి - 521211. **2) శ్రీ యలవర్తి రవి,** తండ్రి : గాబ్రియేల్, డోర్ నెం. 42-51-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015. **3) యలవర్తి వీరమ్మ,** భర్త : యలవర్తి రవి, డోర్ నెం. 42-1-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 08-11-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 12-11-2018** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 08-11-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం విడుపించుకొను హక్కు ఉంది)

షెడ్యూల్ ఆస్తి
1) ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, చొప్పరామిట్ల గ్రామం, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, ఆర్.ఎస్.నెం. 110/1 వద్ద నాన్ అప్రూవ్డ్ లేఅవుట్ ఖాళీ భూమి, వ్యవసాయ భూమి మరియు ఇండస్ట్రీయల్ ఏరియా. **హద్దులు : తూర్పు :** కె. తిరుపతిరావు గారి ఆస్తి, **పడమర :** డొంక, **దక్షిణం :** యం. ముక్తేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆర్. సాంబశివరావు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ. 11,52,000/- ధరావత్తు రూ. 1,15,200/-

తేది : 18-12-2023
ప్రదేశం : నున్న
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సైన్యమే చంపేసింది !

- ఆర్మీ అదుపులో ఉన్న ముగ్గురు పౌరుల మృతిపై కాశ్మీర్‌లో ఆందోళనల వెల్లువ
- చట్టపర చర్యలకు ఆదేశించిన ప్రభుత్వం

శ్రీనగర్‌లోని ఎన్‌సి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడికి సంబంధించిన కేసులో అనుమానితులుగా అదుపులోకి తీసుకున్న ముగ్గురు సాధారణ పౌరులను సైన్యమే పొట్టన పెట్టుకుందని పూంచ్, రాజౌరి జిల్లాల్లో శనివారం భారీస్థాయిలో ఆందోళనలు చోటుచేసుకున్నాయి. భద్రతా అధికారులను ఎక్కడికక్కడే చుట్టుముట్టి పౌరుల మృతిపై సైన్యాన్ని జనం నిలదీశారు. దీంతో ఈ విషయంపై చట్టపరమైన చర్యలు చేపడతామని జమ్ముకాశ్మీర్ సమాచార పౌరసంబంధాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. పూంచ్ జిల్లాలో ఐదుగురు సైనికులు అమరులైన ఉగ్రవాద దాడి జరిగిన ప్రాంతానికి సమీపంలోని గ్రామం నుంచి శుక్రవారం ఉదయం 8 మంది పౌరులను విచారణ కోసం సైన్యం తీసుకెళ్లింది. వీరిలో ముగ్గురు అనుమానస్పద రీతిలో ఒంటిపై తీవ్ర గాయాలతో చనిపోయారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. శనివారం నాటికి అవి పూంచ్, రాజౌరి జిల్లాల మొత్తంగా విస్తరించాయి. మరోవైపు ఆర్మీ జవాన్లు ముగ్గురి వ్యక్తుల బట్టలు విప్పి కారంపొడి చల్లుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని, ఒకరికి ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

ఇంటర్నెట్ సేవలు మళ్లీ నిలిపివేత

ఆర్మీ కస్టడీలో పౌరుల అనుమానాస్పద మరణాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో శనివారం నుంచి పూంచ్, రాజౌరి జిల్లాలలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఈ జిల్లాలలో నెలకొన్న వాస్తవ పరిస్థితిపై సైన్యం, అధికారులు పెదవి విప్పడం లేదు. శాంతి భద్రతల పరిస్థితి తలెత్తకుండా చూసేందుకే ఇంటర్నెట్ సేవలను నిలిపివేశామని అధికారులు పేర్కొన్నారు.

గాజా సహాయం కోసం నీరుగారిన పిలుపు

- ఐరాస భద్రతా మండలి తీర్మానం

న్యూయార్క్: గాజాకు సహాయక సామగ్రిని తక్షణమే అందించాలని కోరుతున్న తీర్మానాన్ని నీరు గార్చిన తరువాత 15 మంది సభ్యులున్న భద్రతా మండలిలో 13 మంది దీనికి మద్దతుగా ఓటు వేశారు. అమెరికా, రష్యా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఇజ్రాయిల్ బాంబు దాడులతో మానవతా సహాయ చర్యలకు ఆటంకం కలిగించడం పట్ల ఐరాస చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేకచర్చోప చర్చల తరువాత తీర్మానంలోని పదజాలాన్ని చాలా వరకు పలుచన చేశారు. హమాస్‌ను ఖండించ లేదన్న దాంతో అమెరికా ఈ తీర్మానంపై ఓటింగ్‌లో పాల్గొనేందుకు నిరాకరించింది. ఈ తీర్మానం 'కోరలు లేనిది' అని, పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ దాడులను కొనసాగించేందుకు ఇది అనుమతిస్తోందంటూ రష్యా ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది.

గుజరాత్ తీరంలో నౌకపై డ్రోన్ దాడి !

ముంబయి : గుజరాత్ తీరంలో అరేబియా సము ద్రంలో భారత్‌కు వస్తున్న ముడి చమురు నౌకపై శనివారం డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడి కారణంగా నౌకలో మంటలు వ్యాపించడంతో సకాలంలో స్పందించిన భారత నావికా దళం ఆ మంటలను ఆర్పేసి నౌకలోని 20 మంది సిబ్బందిని రక్షించారు. భారత నేవీ, ఇంగ్లండ్‌కు చెందిన మారిటైమ్ ఏజెన్సీ తెలిపిన వివరాల ప్రకారం..ఇజ్రాయిల్ సంస్థకు చెందిన వాణిజ్య నౌక ఎంవి కెమ్ ప్లూటో మంగళూరుకు వెళ్లాల్సివుంది. అయితే పోర్‌బందర్ తీరానికి 217 నాటికల్ మైళ్ల దూరంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్లు నేవీ అధికారులకు సమాచారం అందింది. డ్రోన్ దాడి కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వెంటనే భారత కోస్ట్‌గార్డ్‌కు చెందిన గస్తీ నౌక ఐసిజిఎస్ విక్రమ్ ఘటనాస్థలానికి వెళ్లింది. వాణిజ్య నౌకలో మంటలను ఆర్పివేసింది. ఈ ప్రమాదం నుంచి నౌకలోని 20 మంది భారతీయులు సహా సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారు. నౌక మాత్రం దెబ్బతింది.

కర్నాటకలో హిజాబ్‌పై నిషేధం ఎత్తివేత

బెంగళూరు : రాష్ట్రంలోని విద్యా సంస్థలలో హిజాబ్ ధారణపై విధించిన నిషేధాన్ని తొలగిస్తున్నట్లు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. ప్రజలను, సమాజాన్ని దుస్తులు, డ్రస్సు, కులం ప్రాతిపదికన విభేజించే పని బిజెపి చేస్తోందని విమర్శించారు. అంతకుముందు మైసూరు జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ప్రజలు తమకు నచ్చిన వస్త్రాలు ధరించవచ్చునని చెప్పారు. ఇకపై ఎలాంటి ఆంక్షలు ఉండరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. 'మీ ఇష్టం మీది. నా ఇష్టం నాది. నేను ధోవతి, కుర్తా ధరిస్తాను. మీరేమో ప్యాంటు, షర్టు వేసుకుంటారు. అది మీ ఇష్టం. అందులో తప్పేముంది?' అని ప్రశ్నించారు. కాగా సిద్ధరామయ్య ప్రభుత్వ నిర్ణయాన్ని బిజెపి నేతలు తప్పుపట్టారు. సిద్ధరామయ్య నిర్ణయాన్ని సవాలు చేస్తామని, నిరసన తెలుపుతామని ప్రకటించారు. రాష్ట్ర ప్రీ-యూనివర్సిటీ ఎడ్యుకేషన్ బోర్డ్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఆయా సంస్థలు నిర్దేశించిన దుస్తులనే ధరించాలని గత బిజెపి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

52శాతం పెరిగిన కోవిడ్ కొత్త కేసులు

- డబ్ల్యుహెచ్‌ఓ వెల్లడి

న్యూఢిల్లీ : గత నెల రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొత్త కోవిడ్ కేసుల సంఖ్య 52శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) వెల్లడించింది. 8,50,000కు పైగా కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే, గత 28 రోజుల కాలంతో పోలిస్తే, కొత్త మరణాల సంఖ్య 8శాతం తగ్గింది. 3వేల మంది ఈ కాలంలో మరణించారని డబ్ల్యుహెచ్‌ఓ తన తాజా ప్రకటనలో తెలిపింది. కోవిడ్ మొదటిసారి తలెత్తినప్పటి నుండి తాజాగా డిసెంబరు 17 వరకు 77.2 కోట్ల మందికి కోవిడ్ వచ్చింది.

దాదాపు 7కోట్ల మరణాలు సంభవించాయి. 118000 మంది ఆస్పత్రి పాలయ్యారని, 1600కి పైగా ఐసియులు ఏర్పాటు చేశారని డబ్ల్యుహెచ్‌ఓ పేర్కొంది. అంటే ప్రపంచవ్యాప్తంగా వరుసగా 23, 51 శాతం కేసులు పెరిగాయని తెలిపింది. అయితే ప్రస్తుతం వేస్తున్న వ్యాక్సిన్లు అన్ని రకాల తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తున్నాయని ఆ ప్రకటన తెలిపింది.

కోవిడ్ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా ఫ్లూ, ఆర్ఎస్‌వి, పిల్లల్లో చిన్నతనంలో వచ్చే న్యుమోనియా వంటి వ్యాధులు బాగా పెరుగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో వున్న సాధనాలను ఉపయోగించి ఇన్ఫెక్షన్లు, తీవ్ర వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డబ్ల్యుహెచ్‌ఓ ఆదేశించింది.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎనికేపాడు బ్రాంచి : డి.నెం. 13-41/1, కె.పి. హైట్స్, విజ్ఞాన విహార స్కూల్ రోడ్డు, విజయవాడ రూరల్ - 521108

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు శాఖ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు (32980) శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-01-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) శ్రీమతి కొమ్మినేని భారతి, భర్త : కొమ్మినేని రవికుమార్, ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-6, ఫస్ట్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104. **2) శ్రీ కొమ్మినేని రవికుమార్,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-6, ఫస్ట్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104.

బకాయి మొత్తం : ది. 30-11-2023 నాటికి **రూ. 42,80,297.30/-** (అక్షరాలా నలభైరెండు లక్షల ఎనభై వేల రెండు వందల తొంభై ఏడు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మరియు ది. 30-11-2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. సేల్ డీడ్ నెం. 3565/2016 : శ్రీమతి కొమ్మినేని భారతి, భర్త : కొమ్మినేని రవి కుమార్ గారి పేరిట కృష్ణా జిల్లా - 534195, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, పోస్టాఫీస్ దగ్గర, దగ్గరి డి.నెం. 5-23, ఆర్.ఎస్.నెం. 149/1సి మరియు 149/2, 149/3, 149/6 వద్ద మొత్తం 739.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త వాటా 34.0 చ॥గ॥లలో శ్రీ ఐశ్వర్య ప్యాలెస్ నందు ఫస్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్. -6. అపార్ట్‌మెంట్‌కి **హద్దులు (భూమి) : స్థలమునకు : తూర్పు :** వేములపల్లి రామారావు గారి ఆస్తి, **దక్షిణం :** పంచాయితీ బజారు, **పడమర :** బజారు, **ఉత్తరం :** నిర్మాణంలో ఉన్న పొట్లూరి రవి కుమార్ గారికి చెందిన ఎస్.ఎస్.ఎస్. టవర్స్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్‌నెం. ఎస్.ఎఫ్-5, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 22,28,000/- ధరావత్తు : రూ. 2,28,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : శ్రీమతి బొర్రా లక్ష్మీ మంగతాయారు, భర్త : బొర్రా సుబ్బారావు, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104. **2) శ్రీ బొర్రా సుబ్బారావు,** తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, దగ్గరి డి.నెం. 5-23, పోస్టాఫీస్ దగ్గర, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా - 521104.

బకాయి మొత్తం : ది. 30-11-2023 నాటికి రూ. 41,30,941/- (అక్షరాలా నలభై ఒక్క లక్ష ముప్పై వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయి మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ది. 30-11-2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు

ఆస్తి వివరములు : సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. : సేల్ డీడ్ నెం. 1506/2016 : శ్రీమతి బొర్రా లక్ష్మీ మంగతాయారు, భర్త : బొర్రా సుబ్బారావు గారి పేరిట కృష్ణా జిల్లా - 534195, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, పోస్టాఫీస్ దగ్గర, దగ్గరి డి.నెం. 5-23, ఆర్.ఎస్.నెం. 149/1సి మరియు 149/2, 149/3, 149/6 వద్ద మొత్తం 739.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త వాటా 34.0 చ॥గ॥లలో శ్రీ ఐశ్వర్య ప్యాలెస్ నందు గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జి.ఎఫ్ 2. అపార్ట్‌మెంట్‌కి **హద్దులు (భూమి) : స్థలమునకు : తూర్పు :** వేములపల్లి రామారావు గారి ఆస్తి **దక్షిణం :** పంచాయితీ బజారు, **పడమర :** బజారు, **ఉత్తరం :** నిర్మాణంలో ఉన్న పొట్లూరి రవి కుమార్ గారికి చెందిన ఎస్.ఎస్.ఎస్. టవర్స్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** మెట్లు మరియు శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. జి.ఎఫ్ -3

రిజర్వు ధర : రూ. 21,71,000/- ధరావత్తు : రూ. 2,17,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **అధీకృత అధికారి/ ఛీఫ్ మేనేజర్ శ్రీ పి. రామారావు** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు **మొబైల్ నెం. 9603053106, MailID: ubin0532983@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 20-12-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విలువైన కానుక

రంగాపురం అనే గ్రామంలో రాజేష్, రమేష్ మంచి స్నేహితులు. ఇద్దరూ కలిసి బడికి వెళ్లేవారు. రాజేష్ ధనిక కుటుంబంలో జన్మించాడు. రమేష్ చాలా నిరుపేద కుటుంబంలో పుట్టాడు. రాజేష్ ఖరీదైన బట్టలు వేసుకునేవాడు. ఖరీదైన తిండి తినేవాడు. రమేష్ మధ్యాహ్నం ఒక్కోసారి భోంచేసేవాడు కాదు.

స్నేహితుల దినోత్సవం రోజున బడిలో ప్రత్యేకమైన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పిల్లలందరూ ఇష్టమైన కానుకలు తెచ్చుకొని ఒకరికొకరు పంచుకొని గౌరవించుకోవాలి అని నియమం పెట్టారు. విద్యార్థులందరూ చాలా సంబరపడ్డారు. ఆ రోజు కోసం ఎదురు చూశారు. ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. బడిలో ప్రార్థన ముగిసిన తర్వాత అందరూ వరుసగా నిలబడ్డారు. ఇక మిగిలింది ఒకరికొకరు కానుకలు పంచుకోవడం.

రాజేష్ పెద్ద చాక్లెట్ బాక్స్ తెచ్చాడు. అవి చాలా ఖరీదైనవి. మరికొందరు బిస్కెట్స్ తెచ్చారు. ఇలా ఎవరికి తోచినది వారు తెచ్చుకున్నారు. ఒకరికొకరు పంచుకున్నారు. రమేష్ మాత్రం ఖాళీ చేతులతో వచ్చాడు. ఉపాధ్యాయుడు పిలిచి "నువ్వు ఏమి తీసుకురాలేదా' అని అడిగారు. "తెచ్చాను సార్. మా నాన్న తీసుకొస్తారు" అన్నాడు. అంతలోపే రమేష్ తండ్రి ఒక సంచి తెచ్చి అక్కడ పెట్టాడు. ఆ సంచిలో ఏమి తెచ్చాడా అని అందరూ ఆసక్తిగా చూశారు.

రమేష్ తండ్రి సంచిలో నుంచి మొక్కలు బయటికి తీశాడు. అందరూ ఆశ్చర్యపోయారు. 'మేము పేదవాళ్లం, ఇవి తప్ప వేరే కానుకలు ఇచ్చుకోలేం. ఈ ప్రత్యేకమైన రోజు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని నా కోరిక' అని రమేష్ అనగానే ఉపాధ్యాయులు అందరూ చప్పట్లు చరిచారు. 'నువ్వు తెచ్చిన కానుక చాలా విలువైనది. భావితరాలకు పనికి వచ్చే చక్కటి కానుక' అంటూ రమేష్‌ని ప్రశంసించి, ఆ రోజు బహుమతికి ఎంపిక చేశారు.

- బళ్ల కృష్ణవేణి
93989 05803.

సరైన క్రమంలో రాయండి

పిల్లలూ, ఇక్కడ రకరకాల గిఫ్ట్స్ బాక్సులు ఉన్నాయి కదా! ఒక్కో వరుసలో నాలుగు బాక్సులు అమర్చాలి. పక్కనే ఉన్న బాక్సుల దగ్గర గల అంకెలను అక్కడ సరిగ్గా సర్దండి. అయితే ఏ వరుసలోనూ ఒకే రకం బాక్స్ ఉండకూడదు. ట్రై చేయండి మరి.

నేను గీసిన బొమ్మ

ఎస్.సుమతి,
5వ తరగతి,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com



వైవిధ్య పాత్రల్లో నటించాలని ఉంది

తెలుగు, తమిళం, కన్నడ సినిమాలు చేశాను. బాలీవుడ్ నుంచి ప్రతినెలా సినిమాల కోసం పిలుపులు వస్తున్నాయి. టాలీవుడ్‌లోనే మరిన్ని సినిమాలు చేయాలనేది నా లక్ష్యం. నటనలో నాకు కోట శ్రీనివాసరావు రోల్‌మోడల్. ఎస్‌వి రంగారావు, కైకాల సత్యనారాయణ, రావు గోపాలరావు, కోట శ్రీనివాసరావు మాదిరిగా వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని ఉంది.

- అజయ్‌ఘోష్, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్

మ్యూజిక్ షాపు మూర్తిగా లీడ్ రోల్‌లో ...

ప్రజాకళల వేదిక ప్రజానాట్యమండలి నుంచి వెండితెరకు వెళ్లిన నటులు ఎంతోమంది ఉన్నారు. నేటి తరంలో అలా వెళ్లి, ప్రేక్షకులను అలరిస్తున్న వారిలో పత్తిపాటి అజయ్‌కుమార్ అలియాస్ అజయ్ ఘోష్ ఒకరు. ప్రజా కళాకారుడిగా ప్రారంభమైన ఆయన కళాజీవితం పాన్ ఇండియా స్థాయికి వెళ్లింది. దీని వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంతో ఉంది. అజయ్ ఖద్దరు బనియన్, పంచె, భుజంపై ఎర్రటి తువ్వాలు ధరించి సింపుల్‌గా ఉంటారు. పాత ప్రకాశం జిల్లా వేటపాలెంలో ప్రారంభమై, వెండితెర వరకూ వెళ్లిన వైనం గురించి ఆయన మాటల్లోనే చూద్దాం.

"పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా పరిధిలోని వేటపాలెం మా సొంతూరు. నాన్న పత్తిపాటి ఆదినారాయణ తెలంగాణా సాయుధ పోరాట యోధుడు. ఆయనకు ముగ్గురు పిల్లలం. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి అజయ్‌ఘోష్ పేరు నాకు; డాక్టర్లుగా ఉండి కమ్యూనిస్టులుగా జీవితాన్ని గడిపిన చాగంటి భాస్కరరావు, దేవినేని మల్లికార్జునరావుల పేర్లు మా తమ్ముళ్లకూ పెట్టారు. అమ్మ పేరు రామసీతమ్మ. మా పిల్లల పేర్లు కూడా నాన్నే పెట్టారు. పెద్దోడు చంద్రశేఖర్ ఆజాద్, చిన్నోడు భగత్‌సింగ్. నాన్న దేశభక్తి, అభ్యుదయ భావాలు మా పేర్లలో ప్రతిబింబిస్తాయి.

ఇంటర్మీడియట్ వరకూ మా ఊరు వేటపాలెంలో చదివాను. చిన్నప్పటి నుంచి నాటకాలంటే ఎంతో ఇష్టం. అందుకే నాటక ప్రదర్శనలు ఎక్కడ జరిగినా అక్కడికి వెళ్లేవాడిని. కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించే సభలు, సమావేశాలు, సదస్సులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. ఎర్రజెండా సభలు ఎక్కడ జరిగినా వెళ్లేవాడిని.

పనులకు వెళుతూ పోషణ

మాది చాలా సాధారణ కుటుంబం. వివాహమైన తర్వాత కూలి పనులకు వెళ్లేవాడిని. నాటక, కళాప్రదర్శనలు ఉంటే పనులకు వెళ్లేవాడిని కాదు. నా సతీమణి సాంబలక్ష్మి కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని సాకేది. గంభీరంగా కనిపించే రూపం, దూకుడుగా వినిపించే మాట కొన్ని సార్లు జీవన వ్యాపకానికి అడ్డంకి అయ్యాయి. ఇతడికి పని ఇస్తే ఏం చేస్తాడులే అనుకున్న సందర్భాలు ఉన్నాయి. అందుకనే స్థిరమైన ఆదాయమిచ్చే పనిలో కుదురుకోలేకపోయాను. కుటుంబ పోషణలో నా భార్య ముఖ్య పాత్ర పోషించేది. నాకేమో నటనపై ఆసక్తి. తోటి మిత్రుల వద్ద డైలాగులు చెప్పటం, పద్యాలు పాడటం, రాగాలు తీయటం చేసేవాడిని. కళలపై నాకున్న ఆసక్తిని గమనించి హైదరాబాద్‌కు వెళ్తే బుల్లితెర, వెండితెరలపై నటించటానికి అవకాశాలు ఉంటాయనీ, నీకా టాలెంట్ ఉందని అనేవారు మిత్రులు. విని విని కొన్నాళ్లకు సాహసం చేశాను. ధైర్యం చేసి హైదరాబాద్ వెళ్లాను.

స్నేహితులే బలం

ఇక్కడ కూడా నాకు మంచి మిత్రబృందం తయారైంది. ఫైట్‌మాస్టర్ రాజుది కూడా మా ఊరే. ప్రజానాట్యమండలి కళాకారులు జగ్గరాజు, అప్పారావుల తోడ్పాటుతో చందన స్టూడియోలో ఆరేళ్లపాటు ఆశ్రయం పొందాను. అక్కడ నటనలో మెళకువలు నేర్చుకున్నాను. అక్కడికి వచ్చే కళాకారులు, రచయితలు, క్యారెక్టర్ ఆర్టిస్టులతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ముళ్లపూడి వెంకటరమణ కుమారుడు ముళ్లపూడి వర ద్వారా బాపుతో మాట్లాడటానికి అవకాశం కుదిరింది. ఆ తర్వాత భీమ, వల్లభనేని వాసు మాస్టారు తదితరులు దర్శకుడు దేవా కట్టాకు నన్ను పరిచయం చేశారు. ఈ క్రమంలో దూరదర్శన్ నటుడు అశోక్‌రావు నటనలో మెళకువలను నేర్పించారు. దూరదర్శన్‌లో పలు సీరియళ్లలో నటించాను. అక్కడి తోటి నటీనటులంతా సినిమాల్లోకి వెళ్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రోత్సహించేవారు. ఈ క్రమంలో కొన్ని రోజులపాటు సినీ స్టూడియోల చుట్టూ తిరిగాను. అవకాశాలు రాలేదు.

2010లో దేవా కట్టా 'ప్రస్థానం' సినిమాలో గౌడ్ పాత్రలో నటించే అవకాశం ఇచ్చారు. ఆ పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. 'రామచిలకమ్మ' సినిమాలో లాయర్ పాత్రలో నటించాను. పూరీ జగన్నాథ్ 'జ్యోతిలక్ష్మి' సినిమాలో నటనకు గుర్తింపొచ్చింది. ఆ తర్వాత ఏడాది వరకూ సినిమా అవకాశాలు రాలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో మామూలుగా కూలి పనులకు వెళ్లిపోయాను. కొన్ని రోజుల తర్వాత కొత్త దర్శకుల నుంచి పిలుపులు వచ్చాయి. కొరటాల శివ 'ఆచార్య'లో విలన్ పాత్రకు పిలిచినా అనారోగ్య కారణాలతో చేయలేకపోయాను. ఆ తర్వాత గాడ్‌ఫాదర్, వాల్తేరు వీరయ్యలో నటించటానికి అవకాశం వచ్చినా రుద్రమాంబపురం, ఇతర షూటింగుల్లో ఉండి చేయలేకపోయాను. రంగస్థలంలో నా పాత్రకు మంచి పేరొచ్చింది. డైలాగు డెలివరీ అందరినీ ఆకట్టుకొంది.

ఇప్పటివరకూ తెలుగులో 50కి పైగా, తమిళంలో 15, కన్నడలో రెండు సినిమాలు చేశాను. వచ్చే సంక్రాంతికి విడుదలయ్యే గుంటూరుకారం, ఈగల్‌లో నటించాను.

సినీ ప్రస్థానం సాగిందిలా...

రంగస్థలం సినిమాలో ప్రెసిడెంట్ పాత్రధారి జగపతిబాబు పక్కన ముఖ్య అనుచరుడుగా పోషించిన పాత్రకు మంచి పేరు వచ్చింది. ఒక్కసారిగా ఎంతో ఆదరణ, గుర్తింపూ లభించాయి. అప్పటివరకూ చిన్న పాత్రలు పోషిస్తూ వాటి ద్వారా వచ్చే డబ్బులతో కుటుంబం గడవని పరిస్థితి! తరువాత టాలీవుడ్‌లో మంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా గుర్తింపు వచ్చింది. వెండితెరపై దేవ కట్టా అవకాశం ఇవ్వగా, పూరీ జగన్నాథ్ ఒక మెట్టు ఎక్కించారు, సుకుమార్ శిఖరాలకు తీసుకెళ్లారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎంతగానో ప్రోత్సహించారు. వారందరికీ రుణపడి ఉంటాను. అగ్రహీరోలందరితో పరిచయాలు ఏర్పడ్డాయి. రాజుగారి గది 3 సినిమాలో నా నటనకు 2019లో సైమా ఉత్తమ హాస్యనటుడు అవార్డు పొందాను. నా స్వీయరచనతో వచ్చిన రుద్రమాంబపురం సినిమా డిస్నీ హాట్‌స్టార్‌లో ఓటీటీలో విడుదలైంది.

సంభాషణ : యడవల్లి శ్రీనివాసరావు

ఆ స్వరం.. ఓ ప్రత్యేకం...

అజయ్ ఘోష్ గొంతు గంభీరంగా ఉంటుంది. విలనిజానికి కొత్త బలం అవుతుంది. బి.జయ సినిమాలో తమిళ పాత్రకు డబ్బింగ్ చెప్పారు. ఆ తర్వాత దేవాపై ఉన్న గౌరవంతో ఆటోనగర్ సూర్య సినిమాలో విలన్‌కు డబ్బింగ్ చెప్పారు. తరువాత కొన్ని ప్రత్యేక పాత్రలకు డబ్బింగ్ చెప్పాల్సిందిగా చాలామంది దర్శకులు కోరినా, ఆయన తిరస్కరించారు. ఎందుకంటే ఆయన నటుడిగా ప్రాచుర్యంలో ఉన్నప్పుడు గొంతును అరువివ్వడం బాగుండదని అనుకున్నారు. అలాగే, డబ్బింగ్ చెప్పాలంటే చాలా సమయం కూడా కేటాయించాల్సి ఉంటుంది.

డైరెక్టర్ రామదండు సినిమాలో సర్పంచి పాత్రను పోషించారు. జాతీయస్థాయి డైరెక్టర్ వెట్రిమారన్ విసారణై సినిమాలో అవకాశం కల్పించారు. 2016లో ఈ సినిమా ఆస్కార్‌కు నామినేట్ అయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అజయ్ తమిళ సినిమాల్లోనూ నటించి మెప్పించారు. రాబోయే 'మ్యూజిక్‌షాపు మూర్తి'లో ఆయనే లీడ్‌రోల్ చేశారు. వయస్సుతో సంబంధం లేకుండా కృషిచేస్తే ఏదైనా సాధించొచ్చుననే భావనతో కుటుంబ సంబంధాలకు పెద్దపీట వేస్తూ తీసిన చిత్రం ఇది.



రంగవల్లి

పి.కె.శాంతి,
విజయవాడ,
89199 17077.

11 నుండి
11 చుక్కలు (సరి చుక్క)

ముగ్గులు పంపవల్సిన మా చిరునామా :
మెయిల్ ఐడి : jeevanapageps@ gmail.com
వాట్సాప్ : 83329 25496

సంక్రాంతి విడుదలలపై గందరగోళం

సంక్రాంతి చిత్రాల విడుదల తేదీలపై దిల్ రాజు అధ్యక్షతన తెలుగు ఫిలిం ఛాంబర్‌లో తాజాగా నిర్మాతలు సమావేశమయ్యారు. నాగ వంశీ (గుంటూరు కారం), విశ్వ ప్రసాద్ (ఈగల్), శ్రీనివాస్ చిట్టూరి (నా సామి రంగ), 'సైంధవ్' చిత్ర నిర్మాత సెన్సారు కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో దర్శకుడు శైలేష్ కొలను ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో జనవరి 12న విడుదలయ్యే 'గుంటూరు కారం', 'హనుమాన్' నిర్మాతలని ఒకరోజు ముందుకు జరపాలని సూచించినా, 'హనుమాన్' నిర్మాతలు అందుకు ససేమిరా అన్నట్లు సమాచారం. తమకి హిందీ భాషతో ఒప్పందం అయిపోయింది కాబట్టి, ముందుకు జరగడం కష్టం అని చెప్పినట్టుగా తెలిసింది. తమ సినిమా కథ సంక్రాంతి పండగ నేపథ్యంలో ఉంటుంది కాబట్టి, విడుదల వాయిదా వెయ్యడం కష్టం అని 'నా సామి రంగ' నిర్మాత చెప్పినట్లు సమాచారం. ఇలా ఎవరూ విడుదల తేదీలపై ఏకాభిప్రాయానికి రాలేదు.

'కన్నప్ప' మొదటి షెడ్యూల్ పూర్తి

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న 'కన్నప్ప' చిత్ర షూటింగ్ కొంతకాలంగా న్యూజిలాండ్‌లో జరుగుతోంది. ఈ సందర్భంగా షూటింగ్ విశేషాలను మోహన్‌బాబు వెల్లడించారు. 90 రోజులు పాటుగా 600కి పైగా హాలీవుడ్, భారతీయ నటుల కలయికలో సాంకేతిక నిపుణులతో షూటింగ్ మొదటి షెడ్యూల్‌ని పూర్తి చేసి ఇండియా తిరిగి వస్తున్నట్టుగా ఆయన తెలిపారు.

నచ్చితేనే ప్రేక్షకులు చూస్తారు

శ్రుతిహాసన్

'ప్రేక్షకులు తమకు నచ్చిన సినిమాలనే చూస్తారు. కొందరు యాక్షన్ సినిమాలను ఇష్టపడితే మరికొందరికి డ్రామాలు నచ్చుతాయి' అని హీరోయిన్ శృతిహాసన్ తెలిపారు. సలార్ విడుదలైన నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'ఎలాంటి సినిమా చూడాలనేది పూర్తిగా ప్రేక్షకుల ఎంపికే. సినిమా ఎలా ఉంటుందో టీజర్, ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతుంది. కేవలం సినిమాలే హింసను ప్రేరేపిస్తున్నాయనటం సరికాదు. సినిమాలు, పాటలు, కొన్ని టీవీ షోలు ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్నాయి. వాటిలో అన్నీ హింసాత్మకంగా ఉండవు. ఏది చూడాలో, ఏది వినాలో ప్రేక్షకులు ఎంపిక చేసుకోవచ్చు.' అని అన్నారు.

'బబుల్‌గమ్ అందరికీ నచ్చుతుంది'

"బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్. తప్పకుండా ప్రేక్షకులంతా ఎంజాయ్‌చేస్తారు" అని డైరెక్టర్ రవికాంత్ పేరేపు వ్యాఖ్యానించారు. ఆయన దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 29న విడుదల కానుంది. 'క్షణం సినిమా తర్వాత కృష్ణ అండ్ లీల చేశాను. జులైలో బబుల్‌గమ్ సినిమా షూటింగ్ ప్రారంభించి పూర్తిచేశాం. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్' అని రవికాంత్ వివరించారు.

ఫోర్బ్స్ కవర్ పేజీపై రామ్‌చరణ్ దంపతులు

ఫోర్బ్స్ మ్యాగజైన్ తాజా కవర్ పేజీపై రామ్‌చరణ్, ఉపాసన ఫొటో ప్రచురితమైంది. ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్న మొదటి జంటగా రామ్ చరణ్ దంపతులు నిలిచిపోయారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో భాగంగా ఈ ఫొటో షూట్ జరగగా.. సూపర్ కపుల్ అంటూ కవర్ పేజీపై క్యాప్షన్ ఇచ్చారు. రామ్ చరణ్. ఉపాసనల లవ్ స్టోరీ, వైవాహిక జీవితంలో ఒకరినొకరు ఎలా సపోర్ట్ చేసుకుంటున్నారు. క్లీంకార వారి జీవితంలోకి వచ్చాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది ఈ ఇంటర్వ్యూలో వెల్లడించినట్లు సమాచారం.

డ్రా దిశగా వాంఖడే టెస్ట్

- **నేటి తొలి సెషన్ కీలకం**
- **భారత్-ఆస్ట్రేలియా మహిళల ఏకైక టెస్ట్**

ముంబయి: వాంఖడే స్టేడియంలో జరుగుతున్న భారత్-ఆస్ట్రేలియా మహిళల ఏకైక టెస్ట్ డ్రా దిశగా పయనిస్తోంది. మూడోరోజైన శనివారం తొలి, రెండో సెషన్లలో భారత మహిళా బౌలర్లు విఫలం కాగా.. మూడో సెషన్‌లో రాణించారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు మూడోరోజు ఆట నిలిచే సమయానికి 5వికెట్ల నష్టానికి 233పరుగులు చేసింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 46పరుగుల ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ స్కోర్ ఏడు వికెట్ల నష్టానికి 376పరుగులతో భారత మహిళలజట్టు మరో 30 పరుగులు మాత్రమే జోడించి చివరి మూడు వికెట్లు కోల్పోయింది. దీప్తి శర్మ 78 పరుగులవద్ద ఔట్ కాగా.. పూజా వస్త్రాకర్(47) అర్ధసెంచరీకి చేరువలో ఔటయ్యింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 406 పరుగులకు ఆలౌటైంది. అలాగే ఆస్ట్రేలియాపై 187పరుగుల ఆధిక్యాన్ని లభించింది. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డినర్‌కు నాలుగు, సదర్లాండ్, కిమ్ గ్రాత్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా ఆరంభంలో ధాటిగానే ఆడింది. ఓపెనర్ బెత్ మూనీ (33), మరో ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ (18) బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 49పరుగులు జోడించారు. ఈ క్రమంలో మూనీ రనౌట్ కావడంతో భారత్‌కు తొలి బ్రేక్ లభించింది. ఆ తర్వాత లిచ్‌ఫీల్డ్‌ను స్నేహ్ రాణా బౌల్డ్ చేసింది. దీంతో ఆస్ట్రేలియా 56 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఆసీస్‌ను ఎలీస్ పెర్రీ(45), మెక్‌గ్రాత్(73) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. ఈ ఇరువురూ మూడో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. మూడో సెషన్ దాకా ఈ జోడీ భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. టీ విరామానికి ముందు పెర్రీని స్నేహ్ రాణా పెవిలియన్ చేర్చడంతో మెక్‌గ్రాత్.. కెప్టెన్ అలిస్సా హీలి(32)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 66 పరుగులు జోడించారు. టీ విరామం తర్వాత ఆసీస్ రెండు వికెట్లు కోల్పోయింది. ఆ రెండు వికెట్లు భారత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ సాధించింది. 71వ ఓవర్లో ఐదో బంతికి మెక్‌గ్రాత్‌ను బౌల్డ్ చేసిన కౌర్.. 79వ ఓవర్లో హీలిని వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో ఆసీస్ ఐదో వికెట్ కోల్పోయింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి సదర్లాండ్ (12), గార్డ్‌నర్(7) క్రీజులో ఉన్నారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ ఐదు వికెట్లు కోల్పోయి 233 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆసీస్.. 46 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం సెషన్‌లో ఆసీస్‌ను ఆలౌట్ చేస్తే.. భారత్‌కు గెలుపు చేరువైనట్లే.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా మహిళల తొలి ఇన్నింగ్స్: 219

భారత్ మహిళల తొలి ఇన్నింగ్స్: 406

ఆస్ట్రేలియా మహిళల రెండో ఇన్నింగ్స్: మూనీ (రనౌట్) రీచా ఘోష్ 33, లిట్చ్‌ఫీల్డ్ (బి)స్నేహ్ రాణా 18, ఎలీసా పెర్రీ (సి)యాస్టికా భాటియా (బి)స్నేహ్ రాణా 45, తహిల మెక్‌గ్రాత్ (బి)హర్మన్‌ప్రీత్ 73, ఎలీసా హీలీ (ఎల్‌బి) హర్మన్‌ప్రీత్ కౌర్ 32, సథర్లాండ్ (బ్యాటింగ్) 12, గార్డినర్ (బ్యాటింగ్) 7, అదనం 13. (90ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 233పరుగులు. **వికెట్ల పతనం:** 1/49, 2/56, 3/140, 4/206, 5/221 **బౌలింగ్:** రేణుకా ఠాకూర్ 8-3-22-0, పూజ వస్త్రాకర్ 8-0-36-0, స్నేహ్ రాణా 17-3-54-2, దీప్తి శర్మ 19-5-30-0, రాజేశ్వరి గైక్వాడ్ 27-10-42-0, జెమిమా రోడ్రిగ్స్ 2-0-13-0, హర్మన్‌ప్రీత్ కౌర్ 9-0-23-2.

వచ్చే ఐపిఎల్ సీజన్‌కు హార్దిక్ దూరం?

ముంబయి: 2024 ఐపిఎల్ సీజన్‌కూ ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య దూరమయ్యాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలను ముంబయి ఫ్రాంచైజీ హార్దిక్ పాండ్యకు అప్పగించింది. గుజరాత్ టైటాన్స్ సారథిగా ఉన్న అతడిని తీసుకొచ్చి మరీ కెప్టెన్ అంటూ ప్రకటించేసింది. వచ్చే ఐపిఎల్ సీజన్‌లో హార్దిక్ పాండ్య ఆడకపోవచ్చని సమాచారం. ఐసిసి వన్డే ప్రపంచ కప్‌లో గాయపడిన పాండ్య స్వదేశంలో ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌తోపాటు దక్షిణాఫ్రికా పర్యటనకూ దూరమయ్యాడు. కనీసం అఫ్గాన్‌తో టి20 సిరీస్‌కైనా జట్టులోకి వస్తాడని భావించినా ప్రయోజనం లేకపోయింది. గాయం తీవ్రత కారణంగా ఆఫ్ఘన్ సిరీస్‌తోపాటు 2024 ఐపిఎల్‌లోనూ ఆడటం కష్టమేనని తెలిసింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా అతడి విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి బిసిసిఐ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఐపిఎల్‌లో పాండ్య గైర్హాజరుపై ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువరించలేదు.

బంగ్లాదేశ్‌కు ఊరట

మూడో వన్డేలో న్యూజిలాండ్‌పై 9వికెట్ల తేడాతో గెలుపు
సిరీస్ 2-1తో కివీస్ కైవసం

నేపియర్: మూడో, చివరి వన్డేలో బంగ్లాదేశ్‌కు ఊరట లభించింది. న్యూజిలాండ్‌తో శనివారం జరిగిన మూడో వన్డేలో బంగ్లాదేశ్ జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన 31.4ఓవర్లలో 98పరుగులకే కుప్పకూలింది. అనంతరం బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్మల్ హొసైన్ శాంటో(51), అమనుల్ హక్(37) రాణించడంతో 15.1ఓవర్లలో వికెట్ నష్టపోయి 99పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హసన్ షకీబ్‌కు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విల్ యంగ్‌కు లభించాయి. ఈ ఓటమితో బంగ్లాపై న్యూజిలాండ్ జట్టు స్వదేశంలో 19మ్యాచుల్లో విజయాలకు బ్రేక్ పడినట్లయింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68